1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
గురువారం 25 మే 2023

సంగారెడ్డిలో ప్రేమోన్మాది

- పెళ్లి చేసుకోవాలని విద్యార్థినిపై దాడి
- ప్రేమోన్మాదిని చితకబాదిన విద్యార్థులు
- పోలీసులకు అప్పగింత

నవ తెలంగాణ-సంగారెడ్డి

తనను ప్రేమించి పెళ్లి చేసుకోవాలని ఓ ప్రేమోన్మాది డిగ్రీ విద్యార్థినిపై బ్లేడ్‌తో దాడి చేశాడు. ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. యువతిపై బ్లేడుతో దాడి చేసిన నిందితున్ని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి వెల్లడించారు. సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మనూర్ మండలానికి చెందిన విద్యార్థిని ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. గతంలో ఓ మీసేవ కేంద్రంలో విద్యార్థినికి నారాయణఖేడ్ మండలం ర్యకాల పోతాంగల్‌కు చెందిన ప్రవీణ్ కుమార్ (22)తో పరిచయం ఏర్పడింది. అప్పటినుండి నిందితుడు ప్రవీణ్ తనను ప్రేమించాలని ఆమెను వేధింపులకు గురిచేస్తూ వస్తున్నాడు. అతని బాధ భరించలేక ఆమె హైదరాబాదుకు వెళ్లింది. బుధవారం ఆమె సెకండియర్ పరీక్ష రాసేందుకు సంగారెడ్డిలోని తార డిగ్రీ కళాశాలకు వస్తుందని తెలుసుకున్న ప్రవీణ్ తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే చంపేస్తానంటూ బ్లేడ్‌తో దాడికి యత్నించాడు. అక్కడే ఉన్న కొందరు విద్యార్థులు దాడిని అడ్డుకొని ప్రవీణ్‌ను చితకబాది పోలీసులకు అప్పగించారు. అనంతరం పోలీసులు యువతిని పరీక్ష రాసేందుకు కళాశాలలోకి పంపించారు. దాడికి పాల్పడ్డ నిందితుడు ప్రవీణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు డీఎస్పీ వివరించారు.

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి సాధించవచ్చు అని జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నల వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతులు, శాస్త్రవేత్తల తో చర్చ గోష్టిలో వివిధ పంటలలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాన్ని అందజేస్తున్న వ్యవసాయ పరిశోధన స్థానాన్ని వారు అభినందించారు. రైతులు అందరూ సుస్థిర వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని మరియు హరిత విప్లవం 2.0 తో ప్రస్తుతం ఉన్నటువంటి వాతావరణం మరియు నేల కాలుష్యాన్ని అధిగమిస్తూ అధిక దిగుబడులు సాదించాలని కోరారు. మరియు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ భవిష్యత్తులో వ్యవసాయ విద్యలో ఉన్నత చదువులు చదివి రైతులకు తోడ్పాటు అందించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డా. ఎస్. శ్రీదేవి మాట్లాడుతూ మేలైన విత్తన ప్రాముఖ్యత వివిధ పంటలలో మేలైన విత్తనాల గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు పచ్చి రొట్ట ఎరువులు పండించాలని, విత్తనాన్ని కూడా మన వ్యవసాయ శాఖ 65 శాతం సబ్సిడీతో అందిస్తుందని తెలిపారు. వేసవి లోతు దుక్కులు చేసుకోవాలని తద్వారా వరిలో మోగి పురుగు నివారణ తగ్గించవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, రామ్మోహన్ రావు, శాస్త్రవేత్తలు ఉమారాణి, సరిత, శ్వేత, సాయినాథ్, పల్లవి, మండల వ్యవసాయ అధికారి పరుశురాంరెడ్డి, సర్పంచులు సదాశివరెడ్డి, దేవయ్య, రైతులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ రాయపోల్

ఐకేపీ వీవోఏల సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కారం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు మల్లేశం అన్నారు. బుధవారం వీవోఏల నిరవధిక సమ్మె 10వ రోజులో భాగంగా రాయపోల్ మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలుగా అనేక సంవత్సరాల నుండి గ్రామాలలో మహిళ సాధికారత, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే పథకాలు, రుణాలను సకాలంలో అందిస్తూ ప్రభుత్వానికి మహిళకు మధ్య వారధిలో పనిచేస్తున్నామని, తమ సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. వీవోఏలను సెర్ప్ ఉద్యోగుల గుర్తించి ఉద్యోగ భద్రత, ప్రభుత్వం కనీస వేతనం రూ. 26 వేల అందించడంతోపాటు ఉద్యోగ భద్రత, ఆరోగ్య బీమా, ప్రమాద బీమా రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ అభయస్తం డబ్బులు చెల్లించాలన్నారు. మహిళ సంఘాలకు రుణమాఫీ చేయాలన్నారు. పని భారంతో వీవోఏల జీవితాలతో ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు. నేరుగా వీవోఏల ఖాతాలోనే జీతం జమ చేయాలన్నారు. వీవోఏల ఉపాధ్యక్షులు వినోద, కోశాధికారి సుభద్ర, ప్రధాన కార్యదర్శి నర్సింలు, సలహాదారులు కృష్ణ, వివోఏలు రేణుక, లక్ష్మి విజయ ,బిక్షపతి, స్వామి , శోభ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-మిరుదొడ్డి

వీవోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జిల్లా నాయకులు స్వప్న లావణ్య అన్నారు. బుధవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ఆఫీసుల ముందు రోడ్లు ఊడుస్తూ వీవోఏలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులు వుండరని చెప్పిన పాలకుల మాటలు గత 8 ఏళ్ళుగా ఆచరణలోకి రాలేదన్నారు. విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి. కనీస వేతనం రూ.26000 వేలు చెల్లించాలన్నారు, విఓఏలకు భీమా సౌకర్యం రూ.10 లక్షలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెంటనే గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. విఓఏలుగా రాష్ట్ర వ్యాప్తంగా వున్న 18 వేల మంది విఓఏలో 90 శాతం దళిత బహుజన మహిళలేనన్నారు. సమ్మె చేస్తున్న విఎఒల తో ప్రభుత్వం చర్చలు జరిపి న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలన్నారు ఈ కార్యక్రమంలో వివోఏలు స్వప్న, మంగమ్మ ,లక్ష్మి, లావణ్య ,సుమలత, శ్యామల నసురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డెక్కిన రైతులు

నవ తెలంగాణ-సిద్దిపేట

లారీలు రాక... గోనెసంచులు ఇవ్వడం లేదని, తీసుకొచ్చిన ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపిస్తూ బుధవారం రైతులు స్థానిక పత్తి మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అధికారులు గోనే సంచులు ఇవ్వడం లేదని, వడ్లు బాగా ఎండాయన్నారు. అకాల వర్షాల వల్ల వడ్లు తడిచే అవకాశం ఉందని, వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు చేస్తున్న ధర్నా విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు వేణుగోపాల్ రైతులకు సంఘీభావం తెలిపి , మాట్లాడుతూ తమది రైతు ప్రభుత్వంగా గొప్పలు చెప్పుకునే మంత్రి హరీశ్ రావు నీ సొంత నియోజకవర్గంలోనే రైతులు రోడ్డెక్కె పరిస్థితి ఏర్పడిందన్నారు. బార్దాన్లు ఇవ్వని పరిస్థితి నెలకొందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన రైతులకు కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగే విధంగా చర్యలు



చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు, పోలీసులు రైతులతో మాట్లాడడంతో రైతులు నిరసనను విరమించారు.

మహిళ ఆరోగ్యానికి పెద్దపీట

- పోతారంలో ఋతుప్రేమ కార్యక్రమంపై అవగాహన
- జూన్ 14 నుంచి గర్భిణులకు, మహిళలకు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు







నవతెలంగాణ దుబ్బాక రూరల్

'మహిళ ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. జూన్ 14 నుంచి గర్భిణులకు, మహిళలకు కేసీఆర్ న్యూట్రీషన్ కిట్లు అందజేస్తాం. మహిళల ఆరోగ్య సంక్షేమం కోసం ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ సేవలతో పాటు ఋతుప్రేమ సేవలు అందనున్నాయి. అందుకు అనుగుణంగా వైద్య సిబ్బందిని నియమించాం' అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. దుబ్బాక మండలం పోతారం గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఋతు ప్రేమపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రతి మూడు నెలలకోసారి ఎంసీడీ కిట్లను ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అందిస్తూ వైద్య సమాచారం తెలుసుకుంటుందన్నారు. దుబ్బాక మండల వ్యాప్తంగా మహిళలకు ఋతు ప్రేమ పై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి మంత్రి ఆదేశించారు ప్రతి మంగళవారం తిమ్మాపూర్ పిహెచ్ సి లో ఆరోగ్య మహిళ, ఋతు ప్రేమ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జూన్ నెలాఖరు నుంచి గృహ లక్ష్మీ పేరుతో మూడు లక్షలు మంజూరు చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. పేదవాళ్లకు మంచి వైద్యం అందాలనేదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలత, సర్పంచ్ గడీల జనార్దన్ రెడ్డి,తిమ్మాపూర్, రామక్కపేట వైద్య అధికారులు, సిబ్బంది,ఏఎన్ఎం,అంగన్వాడీ, ఆశవర్కర్లు, గ్రామ మహిళలు ఉన్నారు

చెత్త సిద్దిపేట పట్టణ ప్రజల సంపద

నవ తెలంగాణ - సిద్దిపేట

తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇచ్చి ప్రజలు స్వచ్ఛతకు అడుగులు వేశారు. చెత్త సిద్దిపేట పట్టణ ప్రజల సంపద, ఆరోగ్య సిద్దిపేటలో ప్రజల భాగస్వామ్యం ఉన్నదని, అద్వాన్నం నుంచి ఆకుపచ్చ సిద్దిపేటగా అవతరించిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మున్సిపాలిటీ కౌన్సిల్ హాల్ లో బుధవారం సాయంత్రం తడి, పొడి చెత్త, వార్డుల్లో కంపోస్టు తయారీ కేంద్రాలు, డీఆర్సీసీ కేంద్ర పనితీరు, పట్టణ అభివృద్ధి పనులపై మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు, అడిషనల్ జిల్లా కలెక్టర్ లోకల్ బాడీస్ ముజమ్మిల్ ఖాన్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కమిషనర్ సంపత్, పర్యావరణ ప్రేమికురాలు డాక్టర్ శాంతి, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బందితో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుపచ్చ, ఆహ్లాదకరమైన సిద్దిపేట పట్టణం చేద్దామని, ఇందుకు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది సహకారం అవసరమని, నిధులు ఖర్చు చేయడం కంటే.. సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని అన్నారు. డంప్ యార్డుకు చెత్త వెళ్లొద్దని, డంప్ యార్డు రహిత సిద్దిపేటగా మారి దేశానికే ఆదర్శంగా మారాలన్నదే మన లక్ష్యమని అన్నారు. పట్టణంలో 113 బ్లాక్ స్పాట్లు ఉంటే, ప్రస్తుతం 41 బ్లాక్ స్పాట్లు ఉన్నాయని, అన్నిచోట్ల చోట్ల సీసీ కెమెరాలు బిగించాలని పోలీసు నిఘా విభాగాన్ని ఆదేశించారు. పట్టణ బయట ప్రదేశాలలో చెత్త వేసే వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే 90 శాతం స్వచ్ఛత సిద్దిపేటగా మారిందని, ఇక మిగిలిన పది శాతం మార్చేందుకు సమన్వయం చేసుకుంటూ , సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

పుల్లూరు ప్రజలందరి పండుగ నాభి శిల బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవమని మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో నూతన పోచమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల కల పుల్లూరు గ్రామంలో బొడ్రాయి, పోచమ్మ దేవాలయం కల నిజమైందన్నారు. గ్రామ ప్రజలందరికీ ఇవాళ పండుగ రోజు అన్నారు. గ్రామాన్ని అనేక రకాలుగా అన్నీ రంగాలలో అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా తెలంగాణ మారిందన్నారు. గ్రామానికి డబుల్ లేన్ రోడ్డు-బైపాస్ రోడ్డు రావడంతో సరికొత్త అందమొచ్చిందన్నారు. రానున్న వారం రోజుల్లో రూ.2 కోట్ల వ్యయంతో గ్రామ ఎస్సీ కాలనీ నుంచి రామంచ వెళ్లే రహదారికి పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరేశ్ గౌడ్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి చందర్, జెడ్పీటీసీ శ్రీహరి గౌడ్, ఎంపిటిసి లతా వెంకట్ , ఉప సర్పంచ్ ప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్స్‌లో ఐఐటీహెచ్ పూర్వ విద్యార్థుల విజయం

- ఉమా హారతి ఆలిండియా 3వ ర్యాంక్
- జయసింహారెడ్డి రావులకు 217, బొల్లం ఉమామహేశవర్‌రెడ్డి 270వ ర్యాంక్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సివిల్స్ ఫలితాల్లో ఐఐటీ హైదరాబాద్ పూర్వ విద్యార్థులు విజయం సాధించారు. మంగళవారం విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో ఐఐటీహెచ్ విద్యార్థులు ముగ్గురు ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించారు. ఐఐటీ హైదరాబాద్ నుంచి సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 2017 బీటెక్ గ్రాడ్యుయేట్ అయిన ఉమా హారతి ఆల్ ఇండియా మూడో ర్యాంకు, విజయసింహారెడ్డి రావుల(ఎలక్ట్రికల్ ఇంజనీర్ 2019) 217వ ర్యాంకు, బొల్లం ఉమామహేశ్వర్‌రెడ్డి (మెకానికల్ అండ్ ఎరోస్పేస్ ఇంజనీర్ 2016) 270వ ర్యాంకు సాధించారు. గతంలోనూ ఐఐటీహెచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సివిల్స్‌లో విజయం సాధించారు. ఐఐటీహెచ్‌లో నేర్చుకున్న వివిధ నాయకత్వ పాత్రలలో దేశానికి సేవ చేసే అవకాశాన్ని పొందేందుకు తమ వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు దేశానికి సేవ చేయడంతో పాటు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. దేశంలో అత్యంత కష్టతరమైన, అత్యంత గౌరవనీయమైన అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ టెస్ట్‌లో విజయం సాధించడం అభినందనీయమన్నారు. ఆలిండియా 3వ ర్యాంకు సాధించిన ఉమా ఐఐటీహెచ్ డీన్ డాక్టర్ ముద్రికా ఖండేల్వాల్ మాట్లాడుతూ సమాజానికి, దేశానికి సేవ చేసే ఉన్నత స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. బాధ్యత కల్గిన వ్యక్తులుగా రూపుదిద్దుకుంటున్నందున ఎంతో గర్వంగా ఉందన్నారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్ సూర్య ప్రకాశ్ మాట్లాడుతూ మా విద్యార్థులలో అకడమిక్ అండ్ రిసెర్చ్ ఎక్సలెన్స్‌ను పెంపొందించడమే కాకుండా సమాజం, దేశం పట్ల బాధ్యతాయుత భావాన్ని పెంపొందించామన్నారు. సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ఉమాశంకర్ మాట్లాడుతూ అద్భుత పనితీరుతో సివిల్స్‌లో విజయం సాధించారన్నారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ శివగోవింద్‌సింగ్ మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థులు సివిల్స్ సాధించడం ఎంతో గర్వించదగిన విషయమన్నారు. మెకానికల్ అండ్ ఎరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి రామ్‌జీ మాట్లాడుతూ ఐఐటీహెచ్ శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ విద్యార్థులు పరిణితి చెందేందుకు దోహదపడిందన్నారు.

ఐఐటీహెచ్‌లో పొందిన ప్రేరణతో సివిల్స్ సాధించా



ఇది నా ఐదో ప్రయత్నం. ఇది సవాలుతో కూడుకున్న ప్రయాణం అనడంలో సందేహంలేదు. నేను నా వ్యూహానికి కట్టుబడి ఉన్నాను. నా ప్రేరణ నా రోజువారి లక్ష్యాలను పూర్తి చేయడం, సమతుల్యతను కనుగొనడం కీలకం. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని జాగ్రతగా చూసుకోవడం చాలా ముఖ్యం. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే వాళ్లలకు నేను మూడు సందేశాలను ఇవ్వాలనుకుంటున్నాను. ఎక్కడ తప్పు చేస్తున్నారో కనుగొవడానికి ప్రయత్నించాలి. సరైన మార్గంలో ఎలా చేయాలో అర్థం చేసుకోవాలి. బాగా ప్రాక్టీస్ చేయాలి.

- ఉమా హారతి, సివిల్స్ 3వ ర్యాంకర్

ఐఐటీహెచ్‌లో ఉన్న అవకాశాలే ఈ ఘనతకు కారణం



ఐఐటీ హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలే నేను సివిల్స్ సాధించడానికి కారణమైంది. సివిల్స్ రాసే అభ్యర్థులు తనను తాను బాగా అర్థం చేసుకోవడం, తదనుగుణంగా ప్లాన్ చేసుకోవడం ముఖ్యం. లెక్కించిన రిస్క్‌లను తీసుకోవడం వల్ల మనం ముందుకు సాగడానికి సహాయపడుతుంది. డాక్టర్ కోటారోతో పరిశోధనా పత్రం, ఐఐటీహెచ్‌లో చేపట్టిన స్వతంత్ర ప్రాజెక్టు ఇంటర్వ్యూలో ప్రముఖ చర్చనీయాంశాలుగా అయ్యాయి.

- జయసింహారెడ్డి, సివిల్స్ 217వ ర్యాంకర్

సివిల్స్ సాధనలో ఐఐటీహెచ్ ఎంతో ఉపయోగపడింది



ఐఐటీహెచ్‌లో పీర్ గ్రూపు ఖచ్చితంగా అదనపు ప్రయోజనం చేకూర్చింది. సమస్యలకు మెరుగైన మార్గంలో పరిష్కారాలను పొందేందుకు ఇది దోహదపడింది. ఐఐటీహెచ్‌లోని విద్యావేత్తలు ఖచ్చితంగా ఈ మైలురాయిని సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. ఇది చాలా పోటీ పరీక్ష కాబట్టి ప్లాన్ బిని కల్గి ఉండండి.

- ఉమామహేశ్వర్, సివిల్స్ 270వ ర్యాంకర్

సంగారెడ్డి డీఆర్ఓగా నగేష్

- ఆర్డీఓగా రవీందర్‌రెడ్డి • బుధవారం బాధ్యతలు స్వీకరణ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా రెవెన్యూ అధికారిగా మెంచు నగేష్ బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి ఆర్డీఓగా పనిచేసిన ఆయన పదోన్నతిపై డీఆర్ఓగా నియమితులయ్యారు. సంగారెడ్డి ఆర్డీఓగా బదిలీపై వచ్చిన సీహెచ్ రవీందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. రవీందర్‌రెడ్డి అదిలాబాద్ జిల్లా ఊట్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై సంగారెడ్డి ఆర్డీఓగా వచ్చారు. డీఆర్ఓ నగేష్, ఆర్డీఓ రవిందర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో మరింత పారదర్శకంగా సేవలందిస్తామన్నారు. నారాయణఖేడ్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్ మెదక్ ఆర్డీఓగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. జహీరాబాద్ ఆర్డీఓ పనిచేసిన ఎస్.రమేష్‌బాబు సిద్దిపేట ఆర్డీఓగా బదిలీ అయ్యారు. జహీరాబాద్ ఆర్డీఓగా హుజూర్‌నగర్ ఆర్డీఓగా పనిచేసిన కె.వెంకటరెడ్డి బదిలీపై వచ్చారు. నల్గొండ జిల్లా దేవరకొండ ఆర్డీఓగా పనిచేసిన గోపీరాం ఆందోల్ ఆర్డీఓగా బదిలీపై వచ్చారు. నల్గొండ ఆర్డీఓగా పనిచేసి బదిలీపై వచ్చిన ఎం.జయచంద్రారెడ్డి మెదక్ జిల్లా తూప్రాన్ ఆర్డీఓగా నిజామాబాద్ జిల్లా ఆర్మూల్ ఆర్డీఓగా పనిచేసి బదిలీపై వచ్చిన శ్రీనివాస్‌లు మెదక్ జిల్లా నర్సాపూర్ ఆర్డీఓగా చేరారు.

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వెంటనే కొనాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



'కొనుగోలు కేంద్రాలలో ధాన్యం వెంటనే కొనాలి. లారీల సమస్యను పరిష్కరించాలి. తరుగు పేరుతో రైతులను దోపిడీ చేయడం ఆపాలి' అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఇస్మాయిల్‌ఖాన్‌పేట కొనుగోలు కేంద్రం వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇస్మాయిల్ ఖాన్ పేట కొనుగోలు కేంద్రం వద్ద గత ఐదు రోజులుగా వడ్లు కొనక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కేంద్రం వద్ద లారీలు రాక వందల సంఖ్యలో ట్రాక్టర్లు లైన్లలో ఉంచి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. లారీలు రాక కొనుగోలు కేంద్రం రైతులు రోజుకు రూ.2 వేల చొప్పున అదనంగా ట్రాక్టర్ కిరాయి కడుతున్నారన్నారు. ఒక్కో రైతుపై వేల రూపాయల అదనపు భారం పడుతోందన్నారు. ఇంకోపక్క ప్రకృతి వైపరీత్యం వల్ల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన తర్వాత జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాలలో వందల సంఖ్యలో రైతులు ఐదు నుంచి 10 రోజుల చొప్పున పడిగాపులు కాస్తున్నారన్నారు. రోజూ అన్ని దినపత్రికలు కోడై కూస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదున్నారు. అక్కడక్కడా కొనుగోలు సిబ్బంది, మిల్లర్లు కుమ్మక్కయ్యారని ఆరోపించారు. వెంటనే పరిశీలించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తరుగు పేరుతో రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి జిల్లా వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి. యాదవ రెడ్డి, నాయకులు కె.రాజయ్య, నీరుడు శ్రీనివాస్ రైతులు శంకరయ్య పాల్గొన్నారు.

హార్టేక్స్ రబ్బర్ అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలి

- వెంటనే వేతన ఒప్పందం చేయాలి
- కార్మిక చట్టాలను తుంగలో తొక్కిన యజమాన్యం
- అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య



నవతెలంగాణ ఐడిఏ బొల్లారం

'హార్టేక్స్ రబ్బర్ అక్రమ లాకౌట్‌ను ఎత్తివేయాలి. వెంటనే వేతన ఒప్పందం చేయాలి. యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కింది. అన్ని సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తాం' అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య హెచ్చరించారు. బొల్లారంలోని హార్టేక్స్ రబ్బర్ పరిశ్రమ అక్రమంగా విధించిన లాకౌట్‌ను ఎత్తివేయాలన్నారు. అక్రమ సస్పెండ్‌లను ఉపసంహరించుకోవాలని అన్నారు. బుధవారం కార్మికులు చేస్తున్న శిబిరానికి వెళ్లిన రాజయ్య సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఇలాంటి పరిశ్రమ యాజమాన్యం చూడలేదన్నారు. ఏ ఒక్క కార్మిక చట్టాన్ని అమలు చేయట్లేదని తీవ్రంగా విమర్శించారు. 8 సంవత్సరాల నుంచి అగ్రిమెంట్ చేయకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. 25 సంవత్సరాల నుంచి పరిశ్రమ నడుపుతున్నప్పటికీ రూ.20 వేల వేతనాలు కూడా లేవని అన్నారు. ఇంత తక్కువ వేతనాలు ఉన్న పరిశ్రమ ఇదేనన్నారు. కనీస వేతనాలు అమలు చేయట్లేదన్నారు, కనీస వేతనం తుంగలో తొక్కడం దుర్మార్గమన్నారు, ఈ పరిశ్రమ మీద అన్ని చట్టపరమైన సంస్థలకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలియజేశారు. కనీస వేతనానికి లోబడి పని చేయించుకోవడం అత్యంత దుర్మార్గమన్నారు, వెంటనే వేతన ఒప్పందం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రశ్నిస్తే జనరల్ సెక్రెటరీ అనేక మందిని సస్పెండ్ చేయడం మరో ఘోర తప్పిదమన్నారు. లాకౌట్ చట్టం విరుద్ధమన్నారు, లాకౌట్ కు ప్రభుత్వం తరఫున ఎలాంటి అనుమతులు తీసుకోలేదన్నారు. కార్మికులను భయభ్రాంతుల గురి చేస్తుందని అన్నారు, కార్మికులందరూ సంఘటితంగా పోరాడాలని, సిఐటియు మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో పిపిఎల్ నాయకులు శ్రీనివాస్, నరసింహులు, అలాగే యూనియన్ అధ్యక్షులు టిఆర్ఎస్కెవి నాయకులు వర ప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ, కార్మికులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ నిర్మాణ పనుల వేగం పెంచాలి



నవతెలంగాణ మెదక్ రూరల్

ఔరంగాబాద్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ రాజర్షిషా బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. నిర్మాణం పూర్తయి మిగిలిపోయిన చిన్న పనులకు శ్రామికులను ఎక్కువగా పెట్టుకొని వారం రోజులలోగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఒకపక్క మిగిలిపోయిన ప్రహరీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. చేసిన ఎలక్ట్రిషియన్ పనులను చెక్ చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవం, ఐడీఓసీ ఆవరణలో ప్రజాప్రతినిధులు, అందరు అధికారుల భాగస్వామ్యంతో అందమైన మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. ఆర్ అండ్ బి ఎస్ ఈ వసంత నాయక్, ఈ ఈ ఆర్కిపస్, డీ.ఈ ఈ వెంకటేష్, కాంట్రాక్టర్లు తదితరులున్నారు.

దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

నవతెలంగాణ మెదక్ రూరల్

తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా అంగరంగ వైభవోపేతంగా నిర్వహించేలా చక్కటి కార్యాచరణతో సన్నద్ధం కావలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి వచ్చే జూన్ నాటికి తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదో వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజుల పాటు పండుగ వాతావరణంలో రోజు ఒక కార్యక్రమం చొప్పున జూన్ 2 నుండి 23 వరకు వివిధ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టుటకు షెడ్యూల్ ప్రకటించిందని అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి ఆయా శాఖలు చేపట్టవలసిన కార్యక్రమాలపై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో ఆయా శాఖలు 2 జూన్ 2014 నుండి నేటి వరకు చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ప్రగతి, లబ్ధిదారుల వివరాలు, చేసిన ఖర్చు తో పాటు గ్రామ, నియోజక వర్గ, మునిసిపాలిటీ స్థాయిలో ఎక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తారో కార్యాచరణ నివేదిక అందజేయవలసినదిగా సూచించారు. నాడు-నేడు పేర అప్పటి పరిస్థితి-నేటి ప్రగతి ద్వారా మార్పు స్పష్టంగా తెలిపే ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా కరపత్రం, పుస్తకాలూ ముద్రించి తమ కార్యక్రమం రోజు పంపిణి చేయాలని అన్నారు. సమగ్ర సమాచారం తమ క్రింది స్థాయి అధికారులకు తెలిసేలా ఉండాలన్నారు. సమావేశంలో జిల్లా అధికారులు, వెంకట శైలేష్, శ్రీనివాస్, డిఎస్పీ సైదులు, రాధాకిషన్, రాజి రెడ్డి, కృష్ణమూర్తి, సాయిబాబా, వసంహ నాయక్, ఖాసీం, చిన సాయిలు, కమలాకర్, జయరాజ్, చందు నాయక్, జానకి రామ్ సాగర్, రజాక్, ఆశా కుమారి, కరుణ, ఇందిరా, రజిని తదితర అధికారులు పాల్గొన్నారు.


ధాన్యం సేకరణ త్వరగా పూర్తి చేయాలి

పౌరసరఫరాల మంత్రిని ఫోన్‌లో కోరిన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ హవేలి ఘనపూర్



మెదక్ జిల్లాలో వరి ధాన్యం సేకరణను త్వరగా పూర్తి చేయాలని పౌరసపరుల శాఖ మంత్రిని, మెదక్ జిల్లా కలెక్టర్‌ను రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి ఫోన్‌లో సూచించారు. బుధవారం మండల పరిధిలోని రాజీపేట్ గ్రామంలో రైతులు తమ ఆవేదనను సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాలలోని వరి ధాన్యం ఇంకా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైస్ మిల్లులలోకి ఎందుకు వెళ్లలేదన్న సమస్య గురించి ఆ గ్రామ రైతులను ఎమ్మెల్సీ ఆరా తీశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా జరుగుతున్న వరి ధాన్యం సేకరణ విషయంలో ఏర్పడుతున్న ఇబ్బందుల గురించి రైతులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. లారీలు సకాలంలో రాకపోవడం, హమాలీల సమస్య, ఎక్కువగా తరుగు తీయడం, రైస్ మిల్లుల వద్ద లారీలు రోజుల తరబడి క్యూలో ఉండడం, ఆన్ లోడింగ్ వంటి సమస్యల గురించి రైతులు ఎమ్మెల్సీ వద్ద ఏకరువు పెట్టారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సంబంధిత శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌లతో ఫోన్లో మాట్లాడారు. వరి ధాన్యం సేకరణలో జాప్యాన్ని నివారించి త్వరగా పూర్తిచేయాలని రైతులకున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి గంగుల కమలాకర్‌ను ఎమ్మెల్సీ కోరారు. వరి ధాన్యం సేకరణ విషయంలో ఎక్కువగా తరుగు తీయడం వంటి రైతులకు నష్టం కలిగించే చర్యలు లేకుండా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనిల్ కుమార్‌ను కోరారు. సర్పంచులు సరిత సాయి గౌడ్ యామిరెడ్డి మైపాల్ రెడ్డి కిషన్ నాయక్ సంధ్యారాణి సాయిలు ఎంపిటిసి జ్యోతి సిద్ది రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ గోపాలరావు ఉప సర్పంచ్ గంగయ్య నాయకులు శీను నాయక్ బిక్షపతి రెడ్డి సంతోష్ గౌడ్ ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గం లో జరిగిన పలు వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావ్ ఆశీర్వదించారు. ఆత్మ కమిటీ చైర్మన్ పెంట రెడ్డి, సిడిసి చైర్మన్ ఉమాకంత్ పాటిల్, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, ఇప్పెపల్లి పిఎసిఎస్ చైర్మన్ దాసరి మచ్చందర్, జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహిఉద్దీన్, కోహిర్ మండల పార్టీ అధ్యక్షుడు నర్సింలు యాదవ్, మొగుడంపల్లీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బంగారి సురేష్, కోహిర్ మండల సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కిరణ్, మొగుడంపల్లి ఎంపీటీసీ కుతుబుద్దున్, ఎంపీటీసీ సంపత్ కుమార్, నాయకులు పాండురంగ రెడ్డీ, గోవర్ధన్ రెడ్డీ, ఇజ్రాయేల్ బాబీ, మిథున్ రాజ్, సత్యం ముదిరాజ్, లావన్, లక్ష్మీకాంత్, కాహినాత్, బండి మోహన్, మొగులయ్యా వరాలు, సురేష్, మోహన్, బలరాజ్, రాజు, శివప్పా, డేవిడ్, దత్తు, తిమోతీ, ఆయ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలసాహిత్య సమ్మేళనంలో సిద్దిపేట రచయితలు



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ సారస్వత పరిషత్ వారి ఆద్వర్యంలో మే 24, 25 తేదిలలో నిర్వహించనున్న బాలసాహిత్య సమ్మేళనంలో భాగంగా బుధవారం సిద్దిపేట బాలసాహిత్య రచయితలు ఉండ్రాళ్ళ రాజేశం, పెందోట వెంకటేశ్వర్లు, డాక్టర్ సుధాకర్, యాడవరం చంద్రకాంత్, యండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో బాలసాహిత్యంలో చేస్తున్న కృషిని గురించి వివరించి, బాలసాహిత్య రచనలు బాలలకు చేరేలా అందరూ కలిసి కృషి చేయాలని ఆకాంక్షించారు.

క్షేత్ర సందర్శనకు తరలి వెళ్లిన జహీరాబాద్ రైతులు



నవతెలంగాణ-జహీరాబాద్

ట్రైబల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నాబార్డ్ సహకారంతో స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మామిడి కోతల అనంతరం చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతులు మార్కెటింగ్ ప్రాసెసింగ్ అనే అంశాలపై అవగాహన నిమిత్తం మహారాష్ట్రలోని పైహాద్రి ఎఫ్ టి ఓ సంఘర్షణ కోసం జైరాబాద్ ప్రాంతంలోని వివిధ గ్రామాల రైతులు తరలి వెళ్లారు. బుధవారం యాత్రకు తరలి వెళ్లిన బస్సును జిల్లా నాబార్డ్ డీడీఎం సెసిల్ తిమోతి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ స్కోప్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ రాజు మరియు గోపాల్ రామిశెట్టి అశోక్ మల్లేశం మా ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు

జాతీయస్థాయి టార్గెట్‌బాల్ పోటీలకు ఇద్దరు క్రీడాకారుల ఎంపిక



నవతెలంగాణ-జోగిపేట

ఈనెల 15, 16 తేదీల్లో హైదరాబాద్‌లోని మేడ్చల్లో జరిగిన ఐదో సీనియర్ పోటీల్లో సంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానం సాధించి, ఇద్దరు క్రీడాకారులు అందోల్ గ్రామం చెందిన ఎస్. దుర్గాప్రసాద్, టి. వరుణ్ ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు టార్గెట్ బాల్ జిల్లా అధ్యక్షులు సేనాపతి, స్పోర్ట్స్ అథారిటీ కమిటీ సభ్యులు వీబీ శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రీడాకారులు ఈనెల 28, 29, 30 తేదీలలో ఉత్తరప్రదేశ్లో గ్లా యూనివర్సిటీలో జరిగే సీనియర్ జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి టార్గెట్ బాల్ పోటీలో గ్రామం నుంచి ఎంపిక కావడం పట్ల క్రీడాకారులను అభినందించారు.

బండి సంజయ్‌ని కలిసిన రాజేశ్వరరావు దేశ్పాండే



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యులుగా నాలుగు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా బిజెపి సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే, పటాన్ చెరువు మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు నందీశ్వర్ గౌడ్, అందోల్ అసెంబ్లీ కన్వీనర్ ఉదయ్ బాబు మోహన్ శాలువాతో సత్కరించారు. మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఖరీఫ్ సాగుకు ఫర్టిలైజర్, పత్తి విత్తనాలు రైతులకు అధిక ధరలకు అమ్మిన దుకాణాల యజమానులకు సహించేది లేదని మండల వ్యవసాయ అధికారి లావణ్య అన్నారు. బుధవారం న్యాల్కల్ వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేశారు. రైతులకు పత్తి విత్తనాలు శాంపుల్ సేకరించారు. నాణ్యత లేనివి అమ్మిన, ధరలకు ఎరువులు పెస్టిసైడ్స్ విత్తనాలు అమ్మిన కూడా అట్టి దుకాణాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ మాణిక్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శనను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అశోక్ మాణిక్యం పిలుపునిచ్చారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి మండలం కులబ్ గూర్ గ్రామంలో గల జి ఆర్ కే గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి చేత ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ నాటక ప్రదర్శనకు, ప్రజలు, విద్యార్థులు, మేధావులు, అంబేద్కర్ అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

తాపీ మేస్త్రీల కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత తాపీ మేస్త్రీల కోసం ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించడం జరిగిందని యూనియన్ అధ్యక్షులు బి నారాయణ అన్నారు. ఇన్సూరెన్స్‌లో సభ్యత్వం తీసుకున్న మేస్త్రీలకు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.1.30 లక్షలు ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. గుమ్మడిదల మండలంలో మణికంఠ తాపీ మేస్త్రి యూనియన్ బొంతపల్లి యూనియన్లో సభ్యుడు పుట్నాల వెంకటయ్య ప్రమాదవశాత్తు కొద్ది రోజుల క్రితం మరణించారు ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ ద్వారా రూ.1.30 లక్షలు మృతుని భార్య నరసమ్మకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్, కోశాధికారి వీ శ్రీనివాస్, ఢిల్లేశ్వరరావు, దాసు, కోటయ్య, ఈశ్వర్ రావు, కే గోవిందు,నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమ్మెపై నిర్బంధాన్ని ఆపాలి

- సీఐటీయూ నాయకులు, వీవోఏలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు

నవతెలంగాణ- జోగిపేట

వీవోఏలు తన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించడం ఆపాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జోగిపేటలో నిరవధిక సమ్మెను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అప్పటివరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అర్హత కలిగిన వారిని సీసీలుగా గుర్తించాలన్నారు. సెర్ప్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వీవోఏలకు ఉద్యోగ భద్రత ముప్పు కలిగించే 58 జీవో సవరణ ఇతర న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గత 38 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మండుటెండల్ని సైతం లెక్కచేయకుండా 90 శాతానికిపైగా మహిళలు ఉన్న వీవోఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కనీసం స్పందించకుండా వాళ్ల శాంతియుతంగా చేస్తున్న పోరాటంపై నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అరెస్టులు లాటి చార్జీలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సమ్మె పట్ల మొండి వైఖరిని నిరసిస్తూ శాంతియుతంగా కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్న మహిళ వీవోఏలు అని చూడకుండా పిడి గుద్దులు, అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి ఏం న్యాయమన్నారు. సమస్యలు పరిష్కరించాలని అడిగిన వారిపై కేసును బనయించడం సరికాదని వెంటనే కేసులు ఎత్తివేయాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుండా అదిరించి బెదిరించి నిర్బంధం ద్వారా ఉద్యమాలను ఆపాలని చూస్తే పోరాటం మరింత తీవ్ర చేస్తామని హెచ్చరించారు. ఉద్యమాల ద్వారా తెలంగాణ సాధించామని చెప్పుకునే కేసీఆర్ ఉద్యమాలను సహించలేని పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తామని చెబుతూనే న్యాయమైన సమస్యలు అడిగితే నిరంకుశంగా వ్యవరించడం భావ్యమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీఓఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేనిపక్షంలో సీఐటీయూ ప్రత్యక్షంగా రంగంలోకి దిగి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య, మిషన్ భగీరథ యూనియన్ జిల్లా కార్యదర్శి రాములు, వివోఏలు లక్ష్మారెడ్డి, విజయ, రేణుక,సుప్రియ, చంద్రిక, అనిత, వీరమని, బి. అశోక్, స్వప్న, ఎం. అశోక్, లాయక్ అలి, భాగయ్య, లక్ష్మి సువర్ణ సునీత, లక్ష్మణ్ మానస, అర్పియ తదితరులు పాల్గొన్నారు.



రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- జోగిపేటలో రైతులకు సబ్సిడీ విత్తనాల పంపిణీ
- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. బుధవారం అందోల్ మండలం జోగిపేట పట్టణంలో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం 1,2 సెంటర్లలో రైతులకు పచ్చి రొట్టె ఎరువు జీలుగా, జనుము విత్తనాలను ఆయన పంపిణీ చేశారు. రాష్ట్రంలో రైతుల పంటల సాగుకు ప్రభుత్వం వేలకోట్ల సబ్సిడీతో విత్తనాలను, అందజేస్తుందన్నారు. రైతుల శ్రేయస్సు కోసం కోసం నిరంతరం పక్షపాతిగా పని చేస్తుందన్నారు. పంటల సాగుకు రైతులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 30కేజీ బస్తా జీలుగా, ధర రూ. 843,40 కేజీ జనుము బస్తా రూ.1225 చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ జగన్ మోహన్ రెడ్డి, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్ వర్కల అశోక్, సహాయ వ్యవసాయ సంచాలకులు అరుణ, మండల వ్యవసాయ అధికారి విజయ రత్న, గ్రామ రైతుబంధు సమితి కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, రైతులు మురళి, మల్లారెడ్డి, డీలర్ పి. శ్రీనివాస్, పాల్గొన్నారు.



ఎండాకాలంలో నీటి సమస్య రాకుండా చూసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని వివిధ తండాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఎంపీపీ ప్రియాంక కొండారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో జరిగిన ఎంపీపీ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. మండలంలో తరచుగా కరెంటు పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని తాండాలలో తాగునీటికి ఇబ్బందులు జరుగుతున్నాయని పలువురు ఎంపీటీసీలు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. ఎండలు తీవ్రమవుతున్న సమయంలో అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమైన విషయం సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు కృషి చేయాలి లేని పక్షంలో అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ హెచ్చరించారు. పలు తండాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోయి కరెంటు సభలకు తీవ్ర అంతరాయం జరుగుతుందని తండావాసులు తెలపగా విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చినందుకు స్పందించడం లేదని దీంతో తాగునీటి సమస్య ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తు పనులు చేపట్టాలని ఎంపీపీ ఆదేశించారు. జడ్పిటిసి అరుణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అన్ని విధాల సౌకర్యాలను కల్పించడం జరిగింది అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్కడక్కడ సమస్యలు తలెత్తుతున్నాయి. అధికారులు తమ పని విధానంలో మార్పు చేసుకోవాలి లేనియెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచులు ఎంపిటిసిలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని జిల్లా పరిషత్ సమావేశంలో చర్చకు తీసుకు వస్తాని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎంపీడీవో, తహసిల్దార్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ల కోసం హెల్ప్ డెస్క్

నవతెలంగాణ-జహీరాబాద్

2023-24 విద్యా సంవత్సరం మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం జహీరాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ముహమ్మద్ అస్లాం ఫరూఖీ తెలిపారు. మొత్తం రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం, మే 16 నుండి ప్రారంభమైన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ దోస్త్ వెబ్‌సైట్ ద్వారా ఉన్నత విద్యా శాఖ మరియు కమిషనర్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ద్వారా ఆన్‌లైన్ ఫారమ్‌లను స్వీకరిస్తున్నారు. మే 20 నుండి ప్రారంభమైంది. డిగ్రీ ప్రవేశాల కోసం ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వారి ప్రాథమిక ఆధారాలైన ఎస్ఎస్-సీ, ఇంటర్మీడియట్ మెమో 'ఆధార్ కార్డ్' పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మే 2023 నుండి జారీ చేయబడిన ఆదాయం సర్టిఫికేట్ ఫోటోకాపీ, ఓటీపీ సౌకర్యం కోసం ఫోన్, 200 రిజిస్ట్రేషన్ ఫీజు. కాలేజీలోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల జహీరాబాద్, జహీరాబాద్-కోహీర్-సదాశివపేట-ముర్పి-నారాయణఖేర్ మొదలైన ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాల. ఉర్దూ తెలుగు మరియు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన సౌకర్యం ఉంది. కళాశాలకు న్యాక్ సంస్థ బి ప్లస్ గ్రేడ్ ఇచ్చింది. కళాశాలలో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, జిమ్, స్పోర్ట్స్ మరియు వర్చువల్ క్లాస్‌రూమ్ సౌకర్యం ఉంది. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించబడతాయి మరియు సమీపంలోని బి-సి హాస్టల్‌లో వసతి కూడా ఏర్పాటు చేయబడింది. కళాశాల అన్ని సబ్జెక్టులకు అర్హత కలిగిన ఉపాధ్యాయులను కలిగి ఉంది, కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మంచి పనితీరును కనబరిచారు మరియు కళాశాల విద్యార్థులకు ఉన్నత విద్య మరియు ఉద్యోగాలను అభ్యసించడానికి నైపుణ్యాలతో మార్గదర్శకత్వం అందించబడుతుంది. ఈ ఏడాది బీఎస్సీ ఇంగ్లిష్ మీడియం సీట్లను పెంచారు. బీకాం కంప్యూటర్ అప్లికేషన్ ఇంగ్లీష్ మరియు ఉర్దూ మాధ్యమంలో బోధించబడుతుంది. విద్యార్థులు కళాశాల వెబ్‌సైట్ మరియు వాట్సాప్ గ్రూపుల ద్వారా అందించిన సమాచారం నుండి కళాశాలకు సంబంధించిన వివరాలను కూడా పొందవచ్చు. జూన్ 16 నుంచి సీట్ల కేటాయింపు, సెల్ఫ్ రిపోర్టింగ్ ఉంటుందని.. జూలై 10 నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్లతో కాలేజీ రిపోర్టు చేసి జూలై 17 నుంచి ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ డిగ్రీ ప్రవేశాల కోసం కళాశాలను సంప్రదించాలన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు

- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. బుధవారం పొట్లపల్లి శ్రీ స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పొట్లపల్లి లో గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రను మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. పేద వానికి సంక్షేమ ఫలాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏక కాలంలో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ చేస్తామన్నారు. రూ. 500 కే గ్యాస్, సొంత ఇంటి నిర్మాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కేడం లింగ మూర్తి, సింగిల్ విండో చైర్మన్ బోలిశెట్టి శివయ్య, వైస్ ఎంపిపి దేవసాని నిర్మల నర్సింహా రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, అక్కన్న పేట మండల పార్టీ అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, కోహెడ మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ తల్లి ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-తొగుట

హిందు దేవాలయాల నిర్మాణాలను ప్రోత్సాహించడంలో తాను, భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే రఘునందన్ రావు పేర్కొన్నారు. బుధవారం కాన్గల్ గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ గుడిలో ఈ నెల 29 నుంచి జూన్ 1 వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కొనసాగనున్నాయి. ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా ఎమ్మెల్యేకు గంగ పుత్ర సంఘం సభ్యులు ఆహ్వాన పత్రికను అంద జేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందుత్వ భావాలను, మన సంస్కృతి సంప్ర దాయాలను, నాగరికతను మరిచేలా వ్యవహరించ వద్దని సూచించారు. హిందు దేవాలయాల నిర్మాణాలను ప్రోత్సాహించడంలో తాను, భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. అనంతరం గంగమ్మ ఉత్సవాలకు ఎమ్మెల్యే స్వంత నిధుల నుంచి రూ.1లక్ష చెక్కును గంగపుత్ర సంఘం సభ్యులకు, ఘనపురం కట్ట మైసమ్మ దేవా లయ నిర్మాణం రూ. 50 వేల చెక్కును ఘనపురం బిజెపి బూత్ అధ్యక్షులు బుచ్చిరాజులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు కాముని లక్ష్మి నారాయణ, సంఘం సభ్యులు,భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్,స్వామి రెడ్డి, బిజెవైయం జిల్లా మాజీ అధ్యక్షుడు భూరెడ్డి గారి విభీషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మహంకాళి అమ్మ విగ్రహం పున:ప్రతిష్ఠ

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ పున: ప్రతిష్ఠ కార్యక్రమాలను గత మూడు రోజులుగా నిర్వాహకులు మొర్సు నరసింహ రెడ్డి, మోర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం దేవత పూజలు, అధివాసాంగాహూమం, ప్రసాది సంస్కారం గర్తసంస్కారం , అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట, దిబ్బలి, మహా పూర్ణహూతి, శాంతి కళ్యాణము కలశోద్వాసన మహాభిషేకం మహాదాశీర్వచనాలు వేద పండితుల మంత్రోచ్ఛరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహంకాళి అమ్మ విగ్రహ పున: ప్రతిష్ట నిర్వాహకులు మొర్సు నరసింహ రెడ్డి, మోర్సు ప్రశాంత్ రెడ్డి, మొర్సు చంద్రశేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో మహంకాళి అమ్మ వారి భక్తులకు గ్రామస్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్. యాదవ రెడ్డి మర్కుక్ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి నాచారం దేవస్థాన చైర్మన్ హనుమంతరావు, తహశీల్దారు భాగ్యరేఖ,ఆర్ఐ నర్సింలులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు భాస్కర్, నాగరాజు, ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసిలు రాంరెడ్డి, సాయిరెడ్డి గీతారాంరెడ్డి, మాజీ సర్పంచులు కానమైన కర్ణాకర్,సుగుణాకర్ రెడ్డి,వార్డు సభ్యులు బాపురెడ్డి, ప్రశాత్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పుట్ట అంజనేయులు, నాయకులు అజయ్ రెడ్డి, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సాయిని మహేష్, సుర్వీ బాలనర్సయ్య, మోహన్ రెడ్డి,పుట్ట రవి, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పురోహితులు మాధవ శర్మ, బావానంద శర్మ,కార్తీక్ శర్మ, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో వివిధ కల్యాణ మండపాల్లో బుధవారం జరిగిన వివాహ శుభకార్యాల్లో మైనారిటీ కమిషన్ సభ్యులు మొహమ్మద్ తన్వీర్ వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మొగుడంపల్లి అజాన్ ఫంక్షన్ హాల్ పివిఆర్ కన్వెన్షన్‌లో యు ఆర్ ఎల్ ఆర్ కన్వెన్షన్ లో బీడ కన్నా గ్రామంలో వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నియర్ నాయకులు ఎంపిటిసి కుదువుద్దీన్ ,మాజీ సొసైటీ చైర్మన్ సంజీవరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు తాజుద్దీన్, జడ్పిటిసి విజయ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గౌని సుకుమార్, మాజీ కౌన్సిలర్ సతీష్ సెట్ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ భూమి కబ్జాకు గురి కాకుండా చూడాలని వినతి



నవతెలంగాణ - ఝరాసంగం

ప్రైవేట్ వ్యక్తుల నుంచి ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా కాపాడాలని చిలేమామిడి గ్రామ ఉప సర్పంచ్ క్రిష్ణ వేణి రచన్న,గ్రామస్తులు బుధవారం స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. అనంతసాగర్ గ్రామంలోనీ సర్వే నంబర్ 37లో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జాకు పాల్పడుతున్నారని, ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తులో గ్రామ అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ భూమిని ఇతర గ్రామస్తులు కబ్జాలకు పాల్పడితే గ్రామనికి సంబంధించిన అభివృద్ధి అవసరాలకు భూమి లేకుండా పోతుందని అన్నారు. రెవెన్యూ అధికారులు కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని వినతీలో పేర్కొన్నారు. వినతిపత్రం అందించిన వారిలో రాచన్న, మణయ్య,ఈశ్వరయ్య, బస్వరాజ్ ఉన్నారు.

జిల్లాలో 37 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకంపై చింత ప్రభాకర్ హర్షం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా మెడికల్ ఆసుపత్రిలో 37 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించడంపై టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల హైదరాబాద్ లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. జిల్లాకు 37 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ లను నియమించడం పట్ల సీఎం కేసిఆర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు

అంధత్వ నివారణకు కంటి వెలుగు



నవతెలంగాణ-వట్ పల్లి

అంధత్వాన్ని నివారించేందుకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని, కంటి వెలుగులో కండ్లను పరీక్షించుకొని కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరసింహులు తెలిపారు. బుధవారం మండలంలోని షాదునగర్ గ్రామంలో ఎంపీడీవో జగదీశ్వర్. తో కలసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందత్వ నివారణకు కృషి చేయడము ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ యూసుబ్. డాక్టర్ శ్రీ మై. అప్తాల్మిక్ స్వర్ణలత. డాటా ఆపరేటర్ జ్యోతి. ఏఎన్ఎం పుష్పలత. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్ర బృందానికి అల్పాహారం



నవతెలంగాణ-నారాయణఖేడ్

మనూర్ మండలంలోని హనుమాన్ మందిర్ వద్ద నాందేడ్ జిల్లా మా ఊరు గడ్ గ్రామానికి చెందిన 12 మంది పండల్పూర్ భక్తులు పాదయాత్ర చేసుకుంటూ వెళుతున్న వర్కరి బాలా సాబ్, పాటిల్ మహారాజ్ గోవిందరావు జంగలి పండరిపూర్ భక్తులకు మనూర్ మండలానికి చెందిన వార్త రిపోర్టర్ బాలరాజ్ కుమారుడు అల్పాహారం, చాయ్ బిస్కెట్లు అందించారు. పండరిపూర్ భక్తులు, గ్రామానికి చెందిన పెద్దలు యువకులు నరసింహులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.... నరేంద్ర యువకులు సామాజిక కార్యక్రమాలు చేసి భక్తి మార్గంలో చేస్తున్న కార్యక్రమాలకి సంపూర్ణ మద్దతు తెలపలని కోరారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమదగ్ని కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, బొమ్మగాని ఆంజనేయులు గౌడ్, మెరుగు కిష్టయ్య గౌడ్, మెరుగు ఆది నారాయణ గౌడ్, కాశెట్టి ఉపేందర్, కామిడి జీవన్ రెడ్డి, మ్యాక మల్లేశం, రాగుల శ్రీనివాస్ రెడ్డి, జంబుల వెంకట్ రెడ్డి, తాటిపాముల పర్శ రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అత్మహత్యకు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ జోగిపేట

జోగిపేట పోలీస్ స్టేషన్ ముందు ఈ నెల 14న పెట్రోల్ పోసుకుని అత్మహత్య యత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జోగిపేటలో రిక్షా కాలనీకి చెందిన ఖలీల్ (40) అనే వ్యక్తి హైదరాబాద్‌లోని ఉస్మానియా అసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నెల 14వ తేదీన తనపై జోగిపేటలో కొందరు దాడి చేసారంటూ 100 నంబర్‌కు డయల్ చేసి సమాచారం ఇచ్చాడు. వెంటనే జోగిపేట పోలీసులు దాడి జరిగిన చోటుకు వేళ్లి చూడగ అక్కడ ఎవరూ లేకపోవడం మద్యం మత్తులో ఉన్న అతనిని స్టేషన్ తీసుకువచ్చి ఉదయం మాట్లాడదామని పంపించారు. ఖలీల్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను పోసుకుని నిప్పంటించుకుని స్టేషన్‌లోకి పరుగులు తీయగా సీఐ నాగరాజు,ఎస్ఐ సామ్యానాయక్‌లు జోగిపేట అసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి, హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి పంపించి చికిత్సలు చేయించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.



యాసంగిలో 565 ఎకరాలలో వరినాట్లు



నవతెలంగాణ-నార్సింగి : ప్రస్తుత యాసంగి సీజన్‌లో నార్సింగి మండలంలో మొత్తం 525 ఎకరాలలో వరినాట్లు వేశారని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. యాసంగిలో పండించిన పంటలు, దిగుబడుల వివరాలను వెల్లడించారు. వరిపంట దిగుబడి ఎకరాకు 25 క్వింటాలు రావాల్సి ఉండగా వడగళ్ల వాన, అకాల వర్షాల వల్ల ఎకరాకు 20 నుంచి 22 క్వింటాలు వచ్చిందన్నారు. వరి పంటను ఆశించే తెల్ల కంకి చీడ పురుగు వల్ల 2 శాతం పంట నష్టం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ ఏడు ఒక ఎకరాకు దాదాపుగా 2 నుంచి 3 క్వింటాలు రైతులు నష్ట పోవాల్సి వచ్చిందన్నారు. మొక్కజొన్న పంటను రైతులు ఏడెకరాలలో వేశారన్నారు. ఒక ఎకరాకు మొక్కజొన్న పంట దిగుబడి 30 క్వింటాలు రావాల్సి 30 క్వింటాలు దిగుబడి వచ్చిందన్నారు. కూరగాయలను 32 ఎకరాలలో పండించగా, కూరగాయల రైతులకు దిగుబడులు దాదాపుగా సాధారణ స్థాయికి వచ్చాయని ఆయన తెలిపారు. పూర్తిగా తేమశాతంపై ఆధార పడే పంట అయిన శనగలను 4 ఎకరాలలో పండించగా, ఎకరాకు 8 క్వింటాలు దిగుబడి ఆశించగా 4 నుంచి 5 క్వింటాలు దిగుబడి వచ్చిందన్నారు. ప్రొద్దు తిరుగుడు 2 ఎకరాలలో వేయగా ఎకరాకు 7 క్వింటాలు దిగుబడి వచ్చిందని యాదగిరి తెలిపారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-చిలిపిచెడ్



చిలిపిచేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు చిలిపిచెడు పోలీసులు బుధవారం తిరిగి ఫోన్ రికవరీ చేసి బాధితులకు అందించారు. అనంతరం ఎస్సై మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సీఈఐఆర్‌లో కంప్లైంట్ చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి సెల్‌ఫోన్లను పట్టుకొని తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పోలీసులు సెల్ ఫోన్లను రికవరీ చేసి చిలిపిచేడ్ గ్రామానికి చెందిన నర్సింలు, చండూరు గ్రామం చెందిన వెంకటరెడ్డి అనే బాధితుడికి సెల్‌ఫోన్ అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రం



నవ తెలంగాణ-చేగుంట

తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి పథకాలతో ముందుకు వెళ్తున్నారని స్థానిక సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం మక్క రాజుపేట రోడ్‌లో ఉన్న బాలాజీ ఫంక్షన్ హాల్‌లో బుధవారం మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ 6 బూత్ కమిటీలు సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి ఆధ్వర్యంలో ఈ కమిటీలు వేశారు. యూత్ కమిటీ అధ్యక్షులుగా మంచి కట్ల వంశీ, బూత్ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ ,మైనార్టీ అధ్యక్షులుగా ఎండి రహీం, ఎస్సీ సెల్ అధ్యక్షులు కడమంచి గోపాల్, వల్లభ, మహేష్, మిట్టపల్లి, యలేష్ , దాసోజు, బ్రహ్మం మహిళా కమిటీ అధ్యక్షులు తలారి నాగరాణి, రైతు కమిటీ అధ్యక్షుడు బక్క దశరథ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కుర్ర లక్ష్మీనారాయణ, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తహసిల్దార్, ఆర్ఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట నూతన తహసీల్దార్‌గా వచ్చిన ప్రభాకర్ , ఆర్ఐ గంగాధర్ గౌడ్‌లను నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, బీఆర్ఎస్ నాయకులు బుధవారం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాశ బోయిన దయాకర్, బైండ్ల నందు, రాంపురం నర్సింలు, పిఏసిఎస్ డైరెక్టర్ మైపాల్, రాజేందర్, బేతి రామచంద్రారెడ్డి , కాసా కైలాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజిపేట బీరప్ప గుడిలో ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ మండలం రాజిపేట గ్రామంలో బుధవారం జరిగిన కురుమ సోదరుల బీరప్ప కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పాల్గొని బీరప్పకు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ సరిత సాయ గౌడ్ ఆధ్వర్యంలో కురుమ సంఘం నాయకులు మేళ తాళాలతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్సీ రాజిపేట కురుమ సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నార్ల సంధ్యారాణి సాయిలు, మహిపాల్ రెడ్డి, యామిరెడ్డి, ఎంపీటీసీ సిద్ధి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గోపాల్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బిక్షపతి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు శీను నాయక్, సాప ప్రశాంత్, సంతోష్ గౌడ్ తదితరులు ఉన్నారు

ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-టేక్మాల్



మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు శ్రీ వనదుర్గ ఫిల్లింగ్ స్టేషన్‌ను ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ బుధవారం ప్రారంభించారు. అనంతరం పంపు యాజమాన్యం ఎమ్మెల్యేకు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ సర్పంచ్ సుప్రజా భాస్కర్, ఎల్లంపల్లి సర్పంచ్ సత్యనారాయణ, కురంపల్లి సర్పంచ్ శ్రీనివాస్ ,నాయకులు భాస్కర్, వసంతరావు, మల్లేశం ,పంపు యజమానులు, తారా సింగ్ ,శ్రీరామ్ రాజేశ్వర్ ,మల్లేశం గుప్తా, రమేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ఒకే రోజు 8 మందికి పుస్తె మట్టెలు అందజేత



నవ తెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ బుధవారం ఒకే రోజు నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎనిమిది మంది పేదింటి ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేశారు. పేదింటి ఆడపడుచుల వివాహాలకు పుస్తె మట్టెలు అందజేస్తూ జిల్లాలోనే ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట మండలం చెన్నాపూర్ గ్రామానికి చెందిన సత్తి యాదవ్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా బుధవారం నర్సాపూర్ ఆరోగ్య హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి చికిత్స నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్, చెన్నాపూర్ ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పెద్ద గొట్టుముక్కల ఉపసర్పంచ్ నవీన్, నర్సాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రామచంద్ర గౌడ్, వార్డు మెంబర్ పోచగౌడ్, వంజరి కొండల్, పంబాల సంతు ముయ్యడి సింహం, విద్యా కమిటీ చైర్మన్ రాజుపేట నర్సింలు, నాయకులు దొడ్ల అశోక్, దావూద్ భాయ్, ఖదీర్ రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, త్రినేష్, కొత్తపేట శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కేంద్రం కోసం జెడ్పీటీసీ పాదయాత్ర

నవతెలంగాణ-నిజాంపేట





రామాయంపేట రెవెన్యూ డివిజన్‌కై రామాయంపేట జేఏసీకి మద్దతుగా నిజాంపేట మండల కేంద్రం నుండి రామాయంపేట దీక్ష శిబిరం వరకు నిజాంపేట మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో దారి పొడవున ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు కులసంఘాల నాయకులు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి జెడ్పీటీసీకి సంఘీభావం తెలిపారు. వివిధ గ్రామాలలో జెడ్పీటీసీకి తిలకం దిద్దుతూ మంగళహారతిలో ఘన స్వాగతం పలికారు. మహిళలు కోలాటం ఆడతూ, ఒగ్గు కళాకారులు డబ్బు సప్పులతో భారీ ర్యాలీగా దాదాపుగా 3,000 మంది వరకు బయలుదేరారు ఈ సందర్భంగా జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ మాట్లాడుతూ పాదయాత్రకు మద్దతు తెలిపిన రైతులకు మహిళలకు యువకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసమే ఈ పాదయాత్ర నిర్వహించామన్నారు. అడగంది అమ్మ అయినా అన్నం పెట్టేదని తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి రామాయంపేట రెవెన్యూ డివిజన్ కోసం ఎవరు తీసుకుపోలేరన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పార్టీకి వ్యతిరేకం కాదు అనిపార్టీ శ్రేయస్సు కోసం ఎల్లవేళలా పనిచేస్తూ పార్టీకి కట్టుబడి ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి, ధర్మా నాగరాజు, నార్ల పూర్ ఎంపిటిసి రాజిరెడ్డి, ఉప సర్పంచులుతుమ్మల రమేష్, సంజీవులు బిఆర్ఎస్ నాయకులు జాల పోచయ్య, జిపి. స్వామి, వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, తాడెం శ్రీకాంత్, గర్గుల శ్రీనివాస్,నీలం తిరుపతి,దేశెట్టి లింగం, శివ, నాలం స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి పాటుపడుతున్న ప్రభుత్వం

ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ మనోహరాబాద్



మహిళా సంఘాల ద్వారా బ్యాంకు రుణాలను అందజేసి వాటితో చిరు వ్యాపారాలను చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్ పేర్కొన్నారు మనోహరాబాద్ మండలంలోని కాలాకల్ గ్రామంలో మహిళా సంఘాల ద్వారా కేంద్ర ప్రభుత్వము రుణాల ద్వారా లేదా ఎన్నార్ ల్యాం నిధుల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ల ద్వారా రెండు లక్షల రూపాయల నిధులతో శివం సంఘంలోని కొత్తూరి లహరి ఐస్ క్రీమ్ పార్లర్ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఎంపీపీ పురం నవనీత రవి ముదిరాజ్, కాలకల్ ఎంపీటీసీ నత్తి లావణ్య మల్లేష్ ముదిరాజ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు మనోహరాబాద్ మండలానికి 14 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు అయినట్టు తెలిపారు. అందులో 7 యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాయని ఒక్కొక్క యూనిట్‌ని బట్టి లక్ష రూపాయల నుంచి రూ.10 లక్షల వరకు సుమారుగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మధ్య లోన్లు కూడా ఇవ్వడం జరిగిందని, ఇవి పూర్తిగా రిపేయిమేంట్ చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నుంచి లక్షకు సుమారుగా రూ.35 వేల వరకు సబ్సిడీ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ భాగ్య, ఐకెపి ఎపిఎం పెంటా గౌడ్ అసిస్టెంట్ మేనేజర్ నరసింహారెడ్డి గ్రామ సంఘం లీడర్లు సంఘాల సభ్యులు సీసీ కృష్ణవేణి వివోఏ కల్పన పాల్గొన్నారు.

క్రీడా పోటీలను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవ తెలంగాణ-మెదక్ రూరల్

స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఇందిరా గాంధీ స్టేడియంలో జరుగుతున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ బుధవారం పరిశీలించారు. జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న వాలీబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ పోటీలను,స్టేడియంలో నిర్వహిస్తున్న లాంగ్ జంప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ యువతలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి రాష్ట్ర ప్రభుత్వం సి.ఎం. కప్-2023 పేర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నదన్నారు. అందులో భాగంగా ఈ నెల 15 నుంచి 17 వరకు మండల స్థాయిలో జరిగిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు 20 నుంచి 22 వరకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందే క్రీడాకారులు ఈ నెల 29 నుంచి 31 వరకు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో తమ సత్తా చాటి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమాధికారి నాగరాజ్, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వస్తది

కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్

నవతెలంగాణ-చేగుంట



రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలి, రాష్ట్రంలో అభివృద్ధి జరగాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ పేర్కొన్నారు. చేగుంట మండలం రామంతపూర్ గ్రామంలో బుధవారం పరామర్శలు, అలాగే ఇల్లిల్లు తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో పేదవాడు వైద్యం చేసుకోలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చారన్నారు. అలాగే 104, 108 అంబులెన్స్‌లను తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏక కాలంలో లక్ష రూపాయలు రైతులకు రుణ మాఫీ చేస్తే, తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడంలో విఫలమైందన్నారు. గ్యాస్ ధర కాంగ్రెస్ పాలనలో రూ.500 ఉంటే, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు రూ.1200 లకు ధర పెంచారన్నారు. అభివృద్ధి జరిగిందంటే కాంగ్రెస్ పార్టీతోనేనన్నారు. 9 సంవత్సరాల కాలంలో ఏమాత్రం అభివృద్ధి చెందలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, కౌలు రైతులకు రూ.15 వేలు, ఇంట్లో ఎంతమంది వృద్ధులు ఉంటే అన్ని పింఛన్లు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తప్పకుండా కల్పిస్తామని, పేదవాడు ఇల్లు కట్టుకుంటే ఐదు లక్షల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాశ బోయిన శ్రీనివాస్, లాల గణేష్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

స్టేషన్ మాసాయిపేట పాఠశాల స్థలంలో అక్రమ కట్టడాలు

విచారణలో నిజమని తేల్చిన అధికారులు

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట గ్రామ పాఠశాల స్థలంలో అక్రమ కట్టడాలను బుధవారం మండల ఎం పి ఓ విఘ్నేశ్వర్ పరిశీలించారు. మాసాయిపేట మండలం స్టేషన్ మాసాయిపేట అది చిన్న గ్రామంగా 44వ జాతీయ రహదారి పక్కన ఉండడంతో విలువైన భూములు కబ్జాకు గురవుతూ అక్రమ కట్టడాలు చేపట్టడం జరుగుతుందని గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన సయ్యద్ సోదరులకు జిల్లా కలెక్టర్ ఇంటి నిర్మాణం కోసం 111 గజాల స్థలాన్ని పట్టా సర్టిఫికెట్ జారీ చేశారన్నారు. అదే అదునుగా భావించి న లబ్ధిదారులు 40 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం ప్రారంభించారు. గ్రామస్తులు యువకులు కబ్జాపై మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు . అయినా పట్టించుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని మండల అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం స్టేషన్ మాసాయిపేట వెళ్లి అక్రమ కట్టడాలను పరిశీలించారు. అక్రమ ఇండ్ల నిర్మాణం కోసం తీసిన పిల్లర్స్ కొలతలు వేసి, అక్రమ కట్టడం నిజమేనని అని తేల్చారు. త్వరలోనే నిర్మాణాన్ని తొలగిస్తామన్నారు. అక్రమ కట్టడాలకు పాల్పడిన వారికి నోటీసులు జారీ చేశామని ఎంపిఓ విఘ్నేశ్వర అన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అధికారులు సహకరిస్తే మరిన్ని భూకబ్జాలను వెలికి తీసి ప్రభుత్వ భవనాల నిర్మాణానికి వినియోగించేలా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

అంత్యక్రియలకు రూ. 5 వేల సాయం

నవతెలంగాణ-చిలిపిచేడ్



మండల పరిధిలోని సోమక్కపేట గ్రామానికి చెందిన బుడ్డోల్ల దుర్గయ్య మరణించడంతో బుధవారం సోమక్కపేట గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్, రమేష్ గౌడ్ బ్రదర్స్ రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అంత్యక్రియలకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దుర్గయ్య కుటుంబం ఎలాంటి భూమి లేదు,నిరుపేదలు కేవలం పెన్షన్ మీదనే వాళ్ళ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ మల్లేశం, హనుమంతు, భూమయ్య, పోచయ్య, విట్టల్,యాదుల్, గౌతపురం శంకరయ్య, కిష్టయ్య, పెద్ది రామయ్య,ఎరుపుల నర్సింలు, గోపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి జమదగ్నిల కల్యాణం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి 12వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు నర్సాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి, జమదగ్నిల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. ఈ వార్షికోత్సవాలకు ఎమ్మెల్యే రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారిని గౌడ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. నర్సాపూర్ గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని, మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అనసూయ అశోక్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, అంతారం వెంకటేష్ గౌడ్, రామకృష్ణ గౌడ్, యాద గౌడ్, సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన

నవతెలంగాణ-చేగుంట



తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు టప్పబాను చందర్ ఆరోపించారు. చేగుంట పట్టణ కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అవినీతిని ప్రశ్నించినందుకు దళిత నాయకుడు యుగంధర్‌పై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగాయని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ప్రోద్బలంతోనే హత్యాయత్నానికి పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదు ఇచ్చినా ఎమ్మెల్యేను అరెస్ట్ చేయడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే గ్యాదరి కిషోర్ కుమార్‌ను అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత వ్యతిరేక ప్రభుత్వాలని, వెంటనే ఈ ప్రభుత్వాలను గద్దె దించాలన్నారు.

ఎల్లమ్మ సిద్ధయోగంలో మంత్రి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న రేణుక ఎల్లమ్మ సిద్ధయోగ మహోత్సవంలో భాగంగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. దుబ్బాక కౌండిన్య గౌడ సంఘం ప్రతినిధులు మంత్రి హరీష్ రావు, ఎంపీ ప్రభాకర్ రెడ్డిలకు సాదర స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. మంత్రి వెంట జెడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వివాహానికి హాజరైన నాయకులు

నవ తెలంగాణ-ములుగు : ములుగు గ్రామం ఎంపీటీసీ లింగ హరిబాబు ముదిరాజ్ తమ్ముడు శ్రీకాంత్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఉప సభాపతి ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ముదిరాజ్‌లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి ముదిరాజ్ , అల్లుడు జగన్, స్టేట్ యూత్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి, ములుగు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జోగని రవి ముదిరాజ్, మండల నాయకులు ఆరే పెంటన్న ముదిరాజ్, కొండ బిక్షపతి, కొండ సత్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ నిమ్మకాయల గణేష్, మండల మండల ప్రధాన కార్యదర్శి పుల్ల బోయిన అశోక్, పరుపుల భగవాన్, విష్ణు, గంగ బోయిన నాగేష్, శ్రీను, రమేష్, పల్లె శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న సాగర్ నిర్వాసితులు ఇక గజ్వేల్ ఓటర్లు

నవతెలంగాణ-గజ్వేల్

ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్వాసితులకు గ్రామాల వారిగా తాజాగా ఓటర్ నమోదు పూర్తి చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని ఎన్నికల సమయంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘాలు ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తాయి. ఇందులో భాగంగానే గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముత్రాజ్పల్లి సమీపంలో మల్లన్న సాగర్ ప్రాజెక్టులో గ్రామాలు కోల్పోయిన వారికి ప్రత్యేక కాలనీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మరో మూడు నాలుగు నెలల్లో సాధారణ అసెంబ్లీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో రెండు సంవత్సరాల నుంచి ఓటు హక్కు లేకుండా ఉన్న ఆర్ అండ్ కాలనీ వాసులకు ఓటర్ నమోదు ప్రక్రియను అధికారులు చేపట్టారు.



నిర్వాసితుల గ్రామాల్లో అధికారులు ఎట్టికెలకు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఓటు హక్కు ఉండడంతో బ్రతుకు తెరువుకు వెళ్లినవారు ఎన్నికల ముందు గజ్వేల్ ప్రాంతాలకు వస్తే ఓటర్ నమోదు చేసుకుంటే మరిన్ని పెరిగా అవకాశం ఉంది. పొందే అవకాశం కల్పించారు.

గ్రామాల ఓటర్ల వివరాలు

ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామంలో 2444 ఓటర్లు నమోదయ్యాయి. లక్ష్మాపూర్ 570 మంది ఓటర్లు ఉండగా, పల్లె పహాడ్ 1806 మంది ఓటర్లు ఉన్నారు. అదేవిధంగా వేముల గట్టు 1620 ఓటర్లు ఉన్నారు. బ్రాహ్మణ బంజేరుపల్లి 245 మంది ఓటర్లు ఉండగా ఎర్రవల్లి గ్రామంలో 1368, సింగారం గ్రామంలో 444 మంది ఓటర్లు నమోదయ్యారు. మొత్తం ఓటర్లు 8,497 నమోదు అయ్యాయి. ఎన్నికల మరో నాలుగు నెలలు

నవతెలంగాణ 4



సిద్దిపేట

గురువారం 25 మే 2023

పెద్దచెరువుకు రూ.47 లక్షలు మంజూరు



నవతెలంగాణ-చిన్నకోదూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ అభివృద్ధికి, చెరువుల మరమ్మతుకు కృషి చేస్తుందని సర్పంచ్ల ఫోరం చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర పేర్కొన్నారు. మండల కేంద్రమైన చిన్నకోడూరు లోని పెద్ద చెరువు మరమ్మత్తుల కోసం మంత్రి హరీష్ రావు రూ.47 లక్షలు మంజూరు చేసారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన మంత్రి హరీష్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని చిన్నకోడూరు సర్పంచ్ ఉమేష్ చంద్ర తెలిపారు.

హుస్నాబాద్ ఆర్డీఓగా శ్రీ బెన్ షాలోమ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ నూతన ఆర్డీఓగా డిప్యూటీ కలెక్టర్ శ్రీ బెన్ షాలోమ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అసిస్టెంట్ సెక్రెటరీ గా సిసిఎల్ ఏ లో పని చేసిన డిప్యూటీ కలెక్టర్ శ్రీ బెన్ షాలోమ్ హుస్నాబాద్‌లో ఆర్డీవో గా విధులు నిర్వర్తించనున్నారు.

బతుకమ్మ మెట్లకు ముహూర్తం ఖరారు



నవతెలంగాణ -జగదేవపూర్

జగదేవ పూర్‌మండల పరిదిలోని ఇటిక్యాల గ్రామంలో గలచెరువులో బుధవారం బతుకమ్మ మెట్లకు ముగ్గు పోయడం జరిగిందిని స్థానిక సర్పంచ్ రవీంకంటి చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. త్వరలో మెట్ల నిర్మాణము పూర్తి చేయడం జరుగుతుంది అని తెలిపారు. సీఎం కెసిఆర్ ప్రత్యేక చొరవతో పార్టీ అధ్యక్షులు అందరికీ ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ రైతు బందు అధ్యక్షుడు బిక్ష పతి, కొండ పోచమ్మ డైరెక్టర్ జానకి రాములు, ఉప సర్పంచ్ రమేష్,పిఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య,నాయకులు మల్లేష్,ఆంజనేయులు, నర్సింహ,లింగం,యాదగిరి, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ప్రతిభా డిగ్రీ కళాశాలను సందర్శించిన టాస్క్ సీఈవో



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రతిభా డిగ్రీ, పీజీ కళాశాలను బుధవారం టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు టాస్క్ ద్వారా విద్యార్థులకు జరుగుతున్న లాభాలు, పొందుతున్న ఉద్యోగాల గురించి వివరించారు. కళాశాలలో టాస్క్ నిర్వహిస్తున్న తీరును ఆయన అభినందించారు. ఐటీ రంగంలో ఉద్యోగాలు లభిస్తున్నాయని అవి జాతీయ, అంతర్జాతీయ స్థాయి వస్తున్న అవకాశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్ మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు చేసేలా ప్రోత్సహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు పొందేలా విద్యార్థులకు టాస్క్ ద్వారా శిక్షణను ఇప్పిస్తామని తెలియజేశారు. టాస్క్ సీఈవో ను కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు.

కొనసాగుతున్న ఐకేపీ వీవోఏల సమ్మె







నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : ఐకేపీ వీవోఏల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఐకేపీ వీవోఏల సమ్మెను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వీవోఏల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. అధికారులు వీవోఏలతో వ్యక్తి చాకిరి చేయించుకుంటూ కనీస వేతనం ఇవ్వడంలో విఫలమయ్యారన్నారు. వీవోఏల అన్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి సమస్యలను విన్నవించి పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. శాంతియుతంగా జరుగుతున్న సమ్మెను ఆటంకం కలిగించాలని చూస్తే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, విఓఏ ల జిల్లా నాయకులు కిష్టయ్య, రాజు, చంద్రకళ, లావణ్య, సుష్మా, లక్ష్మయ్య, వంశీ, మాధురి ,హారిక, రైసా బేగం, బాలమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక: ఐకేపీ వీవోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత నెల రోజుల నుండి సమ్మె చేయడం జరుగుతున్నది. బుధవారం రోజున కొండపాక మండల కేంద్రంలో ఐకెపి వివోఏ లు తమ సమస్యలు పరిష్కరించాలని బిక్షాటన చేయడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని వెంటనే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే కనీస వేతనం 26000 అమలు చేయాలని సేఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు వారి సమస్యల కోసం సమ్మె చేస్తూ ఉంటే అధికారులు ఏపీఎంలో వారిపై మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ వేధిస్తున్నారని వెంటనే అధికారుల వేధింపులు మానుకోవాలని కోరారు లేనిపక్షంలో గ్రామ సమైక్య సంఘాల మహిళలను ఐక్యపరిచి ఇతర ప్రజా సంఘాలతో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దొమ్మాట నాంపల్లి యాదయ్య శంకర్, రాములు, కిష్టయ్య, మహాలక్ష్మి, భాగ్యరాణి,పద్మ, భాగ్య స్వప్న, లక్ష్మి, రేణుక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ వీవోఏల సమ్మె బుధవారం నాటికి 16వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, ఐకేపీ వీవోఏల సంఘం నాయకులు నికిత కనకయ్య మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు లోన్లు సౌకర్యం కల్పించి బ్యాంకు లింకేజీలు చేయడం వడ్డీ లేని రుణాలు ఇప్పించడం ద్వారా లోన్ ఇప్పించి డ్వాక్రా మహిళల కుటుంబాల అభివృద్ధికి దోహదపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సమావేశాలకు డ్వాక్రా మహిళలు తీసుకెళ్లడం జరుగుతుందని ప్రభుత్వ పథకాలను గ్రామంలో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి సమావేశంలో తమల్ని భాగస్వామ్యం చేసి రాష్ట్ర అభివృద్ధి తోడ్పడుతుంటే కేంద్ర ప్రభుత్వం నుండి అనేక పథకాల కారణమైన మమ్మల్ని కనీసం పట్టించుకోవడంలేదని అన్నారు. ఎన్ని చేసినా తమకు కనీస వేతనాలు అమలు జరపకపోవడం విచారకరమని అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని గుర్తింపు కార్డు ఇవ్వాలని భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లతా రాజు బిక్షపతి అండాలు జ్యోతి సంతోష్ శ్రీనివాస్ నర్సింలు గౌస్ పాల్గొన్నారు.

పాఠశాలల ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-కొండపాక

పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యేలోపు మన బడి కింద చేపట్టిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో దుబ్బాక నియోజకవర్గంలో మన ఊరు మన బడి పథకం కింద కేటాయించిన పాఠశాలలో పనుల గుర్చి ఎచ్ఎం, ఎంఈవో, ఎంపిడిఓ, ఎంపిఓ, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డిఈ, ఎఈ నిర్మాణ ఏజెన్సీలు, సర్పంచ్‌లతో కలిసి మండలాలోని పాఠశాలలవారీగా జిల్లా అదనపు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని దుబ్బాక నియోజకవర్గ మన ఊరు మన బడి పథక పనులు నత్తనడకన సాగుతున్నందున అసహనం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలు పునఃప్రారంభం లోపు తప్పనిసరి గా పనుల్లో వేగం పెంచి పూర్తి చేయ్యాలి. మన ఊరు మన బడి పథక మొదటి విడత పనులు పూర్తి అవుతాయి. ఈ పథకం లో ఎలక్ట్రిసిటీ పనుల్లో నాణ్యమైనవి (రూఫింగ్ లైట్లు ఫ్యాన్లు), తాగునీటి వసతి, మేజర్ మైనర్ రిపేర్లు,తో పాటు ఈజీఎస్ పనులు టాయిలెట్లు, కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, డైనింగ్ హాల్, అదనపు తరగతి గదులు ఇతర పనులు ఉన్నాయి. భవనం అన్ని సదుపాయాలు కల్పించి రంగులు వేస్తే సరిపోదు పాఠశాలల్లో సేవింగ్స్ ఉంటే మైదానంలో సుందరీకరణ చేయ్యాలి మెట్లపై గ్రానేట్, మంచి గేట్, పైన ఆర్చ్ మైదానంలో కొంత గడ్డి కార్పెట్ పరచాలని సూచించారు. ఈజిఎస్ పనుల జనరేట్ చేసిన ఎస్టిమేట్ వివరాలను అందించాలని డీఆర్డీఏ పిడి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఎంపిడిఓ, ఎంపిఓ లు ఈజీఎస్ పనులపై పర్యవేక్షణ చేయ్యాలి. ఎఈలు ఇప్పటి వరకు అయిన పనులకు ఎఫ్టిఓ



జనరేట్ చెయ్యాలి మరియు కలరింగ్ ఏజెన్సీ కి మెజర్ మెంట్ షిట్ అందించాలి. ఎంపిడిఓ ఎంపిఓ లు ఏఈ లకు తోడ్పాటునందించాలి. దౌల్తాబాద్, దుబ్బాక మండలాల్లో పనుల్లో వేగం పెంచేందుకు మరియు ఎఫ్టిఓ బుకింగ్ లో ఎఈ కి సహకరించాలని డిఈ కి తెలిపారు. పాఠశాల పునఃప్రారంభం వరకు డైనింగ్ హాల్ పూర్తి అయున పాఠశాలలకు ఫర్నిచర్ కోసం కమిషనర్ కి రిక్వెస్ట్ పెట్టుకోని ఎట్టి పరిస్థితుల్లో ప్రారంభం లోపు ఫర్నిచర్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిఈఓ కి తెలిపారు. మళ్లీ సమావేశం లోపు పనుల్లో వేగం పెంచి పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. సమావేశం లో డీఆర్డీఏ పిడిచంద్రమోహన్ రెడ్డి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మామిడ్యాల్‌లో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం మామిడియల్ బైలంపూర్ గ్రామాలలో బుధవారం ఆటో యూనియన్ అధ్యక్షుడు పత్తెపు శివకుమార్ ఆధ్వర్యంలో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ ఏర్పాటు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా ఎంఎల్‌సి యాదవ్ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి, వంటిమామిడి మార్కెట్ వైస్ చైర్మెన్ కోడూరి భూపాల్ రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏనుగు బాబు రెడ్డి ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు మారయ్య, బిఆర్‌టియూ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్ తో కలిసి బిఆర్‌టియూ జెండా ఆవిష్కరణ చేశారు. ఆటో యూనియన్ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు, ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం తరుపున చొరవ తీసుకోవాలన్నారు . ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆటో కార్మికుల తో రాజకీయాలకు అతీతంగా అవగాహన సదస్సు నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని అన్నారు ఆటో రంగాన్ని రక్షించడానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికే ఎక్కడలేని విధంగా ఐదు లక్షల ప్రమాద బీమా, లైఫ్ టాక్స్ రద్దు లాంటి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆటో ట్రాన్స్పోర్ట్ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు లైసెన్స్ లేని వారికి లైసెన్స్ లు ఇప్పించాలన్నారు ఆటో డ్రైవర్లకు కాకి డ్రస్ ఇప్పించాలని తెలిపారు. ఎంఎల్‌సి యాదవ్ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు ఆరు లక్షల కుటుంబాలు ఆధారపడ్డ ఆటో రంగాన్ని రక్షించడానికి పూర్తిస్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్



సీనియర్ నాయకులు నర్సంపల్లి అర్జున్ గౌడ్ , అంజన్ గౌడ్ , మహేశ్ యాదవ్ , నర్సింహా రెడ్డి ,ఐలయ్య , బిఆర్‌టియూ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, ఎస్‌కే ఫరీద్, అంతని ఆసా, ఆర్ దయాకర్, ఎండి కరీం, ఎండి సూరజ్, రాజుచారి, నిలకంఠం శ్రీకాంత్,పాతూర్ మహంకాళి, ఆర్%డ%ఆర్ కాలనీ ఉపాధ్యక్షులు పెంట మీది కనకయ్య , జెనెరల్ సెక్రెటరీ మన్నే లక్ష్మి నారాయణ , సెక్రెటరీ దయ్యపు రమేష్ ,క్యాషియర్ మాల్కంటి మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకటేష్ ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

- పోలీస్ కమిషనర్ శ్వేత

నవతెలంగాణ-సిద్దిపేట

పిల్లలు ఇష్టపడి ఆడి అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవాలని పోలీస్ కమిషనర్ శ్వేత సూచించారు. సీఎం కప్ పోటీలలో భాగంగా బుధవారం ఉదయం స్విమ్మింగ్ పోటీలను స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బర్ల మల్లికార్జున్, డివై ఎస్ ఓ నాగేందర్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ మంత్రి హరీశ్ రావు సహకారంతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేసుకున్నట్లు తెలిపారు. క్రీడాకారులు సౌకర్యాలను ఉపయోగించుకొని క్రీడలలో రాణించాలని కోరారు. డి వై ఎస్ ఓ నాగేందర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి జిల్లాస్థాయి సీఎం కప్ క్రీడలు రసవత్తరంగ జరుగుతున్నాయని అన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందని, అక్కడ మంచి ప్రైజ్ మనీ ఉందని అన్నారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొన్న వారిలో మంచి నైపుణ్యం, ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక



చేసి పంపించానున్నట్లు తెలిపారు. క్రీడాకారులను నైపుణ్యాన్ని పి ఈ టి, పిడి, అబ్జర్వర్లు పరిశీలించినట్లు చేసినట్లు తెలిపారు. కబడ్డీ , కోకో, అథ్లెటిక్స్, షటిల్ , వాలీబాల్ ఫైనల్ మ్యాచ్లను ఆడించారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా అసోసియేషన్ అధ్యక్ష , కార్యదర్శులు, సభ్యులు రాజయ్య అక్బర్, కనకా రెడ్డి, రవీందర్ రెడ్డి, శివకుమార్, సంజీవ్ ,క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పథకంలో కేంద్ర వాటా



- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్

నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో కేంద్రం వాటాలేనిది ముందుకు సాగడం లేదని బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన ఇంటిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న చేయూతను తెలంగాణ ప్రభుత్వం చెప్పడం లేదన్నారు. సంక్షేమ పథకాలను తెలంగాణ బడ్జెట్ తోనే అమలు చేస్తున్నామని చెప్పడం శుద్ధ విడ్డూరమన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని డబల్ ఇంజిన్ గా మారుతుందని ఆయన తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విస్మరించినట్లు ఆయన మండిపడ్డారు. గజ్వేల్ లో బలమైన బిజెపి అభ్యర్థిని నిలబెట్టి జెండా ఎగరవేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో అమరవీరులకు సరైన ప్రాధాన్య తేవడం లేదని బిజెపి అధికారం రాగానే అమరవీరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ బిజెపి చీఫ్ బండి సంజీవ్ నాయకత్వంలో ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలని రెండోసారి తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందించాలని బుధవారం తహసీల్దార్ ఉన్నిసా బేగంకు రెండోవసారి డి.ఎస్.పి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ మాట్లాడుతూ గతంలో భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి అందించాలని రెప్రజెంటేషన్ ఇచ్చిన ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగం గ్రంథం ఉచితంగా పంపిణీ చేయమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలని ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ పక్షాన డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం పట్ల నూటికి 90 శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ, ప్రజాస్వామ్యం విఫలమైపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు భిక్షు, ఎల్లన్న , ప్రవీణ్, వెంకటేష్, సోను, ప్రణీత్, వెంకట్,శ్రీనాథ్, పరుశరాం, శ్రవణ్ పాల్గొన్నారు.

శివారు వెంకటాపూర్‌లో కనువిప్పు



నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిరుద్యోగులైన యువకులకు సీసీ కెమెరాల రిపేర్ మెయింటెనెన్స్, ఏసీ రిఫ్రిజిరేటర్ రిపేర్ మెయింటెనెన్స్‌లో ఉచిత శిక్షణ, భోజన వసతి సదుపాయం కల్పించడం జరుగుతుందని,ఈ అవకాశాన్ని నిరుద్యోగులైన యువకులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం రాత్రి మండలంలోని శివారులో వెంకటాపూర్‌లో సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం కనువిప్పు కార్యక్రమాన్ని మర్కుక్ ఎస్ఐ హరిశ్, గ్రామ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నచిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసుకోవద్దన్నారు. ఆలోచించకుండా క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని, ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు స మాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎంపీటీసీ లక్ష్మీ నర్సమ్మ, ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది కళాబృందం సిబ్బంది బాల్ నర్సు, రాజు, రవీందర్, తిరుమల, తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి పండుగలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్న పేట మండలం ధర్మారంలో గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ, బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమంలో బుధవారం హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూసలతా మధుకర్ రెడ్డి, బొడ్రాయి కమిటీ ప్రత్యేక పూజలు జరిపించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శివయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి అయిలయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్, కాంగ్రెస్ నాయకులు చీకట్ల రాజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్లి శ్రీనివాస్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోల అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరు ఆరోగ్యపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి సూచిం చారు. బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా బాధితులకు ఫైలేరియా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. మండలంలో సుమా రు 400 మంది ఫైలేరియా బాధితులకు ఈ కిట్లు స్థానిక ఏఎన్ఎం ద్వారా అందజేస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి రాధాకిషన్,వైద్య సిబ్బంది, ఫైలేరియా బాధితులు తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల మాయాజాలాన్ని అరికట్టాలి

- సీపీఎం పార్టీ మండల కార్యదర్శి సత్తిరెడ్డి



నవతెలంగాణ -కొమురవెల్లి

రైస్ మిల్లర్ల మాయాజాలాన్ని అధికారులు అరికట్టాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలో రామ్‌సాగర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో రైతులు దొడ్డు రకం సాగు చేశారని రైస్ మిల్లర్లు ఏ గ్రేడ్ బి గ్రేడ్ పేరుతో రైతులను దోచుకుంటున్నారని ఈ మాయాజాలాన్ని అధికారులు అరికట్టాలని డిమాండ్ చేశారు. తాలు పేరుతో కోతలు విధిస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం షరతులు పెట్టి రైతులను మోసం చేస్తుందన్నారు. మిల్లర్లు తాలు తేమ వంటి కారణాలు చూపి తరుగు పేరుతో అడ్డగోలుగా కట్ చేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే స్పందించి రైతులు పండించిన పంట నష్టపోకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్లను తరుగు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఎలాంటి షరతులు పెట్టకుండా కొనుగోలు చేయాలని తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్న మిల్లర్లపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు నీళ్ల బిక్షపతి, ఎల్లయ్య, రవీందర్, దొడ్డ నరసింహారెడ్డి, చింతల ప్రభాకర్, లింగయ్య,గుజ్జు రాజు,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మెట్టప్రాంత వరప్రదాయని తోటపల్లి రిజర్వాయర్

- మండల సమగ్రాభివృద్ధిలో మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పాత్ర
- సుమారు రూ.150 కోట్లతో మండలంలో పలు అభివృద్ధి పనులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని తోటపల్లి గ్రామం ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు జిల్లాల పునర్విభజన అనంతరం సిద్దిపేట జిల్లాలో తన ప్రత్యేకతను చాటుతోంది. తోటపల్లి గ్రామంలో జన్మించిన బోయినిపల్లి వెంకట రామారావు(బోవెరా) స్వాతంత్ర్య సమరయోధుడు తనదైన శైలిలో పోరాటాలు చేసి కరీంనగర్ గాంధీగా పేరుప్రఖ్యాతలు గడించారు. రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, కరీంనగర్ మాజీ ఎంపీ, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు రాష్ట్ర రాజకీయ రంగంలో తమదైన శైలిలో వ్యవహరిస్తూ చేరగని ముద్ర వేస్తున్నారు. పుట్టిన ఊరుకు తమ వంతుగా తోడ్పాటును అందించాలనే దృఢ సంకల్పతో తోటపల్లి గ్రామాభివృద్ధిలో భాగాస్వాములయ్యారు. తమ వంతుగా చేయూతను అందించి తోటపల్లి గ్రామాన్ని నేడు అన్ని రంగాల్లో తీర్చిదిద్ది అభివృద్ధి పథంలో నడిపించారు. మంత్రి హరీశ్ రావు తోటపల్లి గ్రామాభివృద్ధికి చేసిన ప్రత్యేక కృషి గ్రామంలో బావితరాలకు సత్ఫలితాలిస్తాయని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మెట్టప్రాంత వరప్రదాయని'తోటపల్లి రిజార్వయర్'

పురాతన కాలంలో నిర్మించిన గ్రామంలోని పెద్ద చెరువును సుమారు రూ.83 కోట్లతో ఆన్‌లైన్ రిజార్వయర్‌గా పునరుద్ధరించడంతో మండల ప్రజలకు వరప్రదాయనిగా మారింది. మిడ్ మానేర్ వరదకాల్వ ద్వారా రిజార్వయర్‌లో ఎల్లవేళలా 0.32 టీఎంసీల నీరు నిల్వ ఉండే సామర్థ్యంతో రూపుదిద్దారు. దీంతో మండలంలో బావుల్లో, బోరుబావుల్లో అడుగంటిన భూగర్భ జలాలు వృద్ధి చెందుతున్నాయి. బెజ్జంకి, కోహెడ, చిగురుమామిడి మండలాల రైతులకు కాల్వల ద్వార సాగు నీరు అందిస్తోంది.

మండలాభివృద్ధిలో మంత్రి హరీశ్ రావు ప్రత్యేక పాత్ర

నిరుపేదల సొంతింటి కల నేరవేర్చాలనే ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని సుమారు 1.56 కోట్ల ప్రభుత్వ నిధులతో తోటపల్లి గ్రామంలో సుమారు 30 డబుల్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్దిదారులకు మంత్రి హరీశ్ రావు పంపిణీ చేశారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించి నూతన భవన



నిర్మాణానికి సుమారు రూ.1.51 కోట్ల నిధులు మంజూరీ చేశారు. గ్రామంలోని ప్రధాన రోడ్డును సుమారు రూ.5 కోట్ల నిధులతో 2.5 కి.మీ వరకు డబుల్ రోడ్డుగా రూపుదిద్దారు. సుమారు రూ.4 కోట్లతో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్టి రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చారు.గ్రామంలో అంబేడ్కర్ సామూహిక భవన నిర్మాణానికి సుమారు రూ.25 లక్షలు ఇటీవల మంజూరీ చేశారు. తన స్వంత ఖర్చులతో రామాలయం, చెన్న కేశవ ఆలయాల నిర్మించి గ్రామస్తులకు అధ్యాత్మిక శోభను అందించారు. తన స్వంత 0.05 ఎకరాల భూమిని విరాళంగా అందజేసి సుమారు రూ.15 లక్షల ప్రభుత్వ నిధులతో గ్రంథాలయం, మహిళ సంఘ భవన నిర్మాణాలకు చేయూతనందించారు. మండలంలోని అయా గ్రామాల్లోని

> మెట్ట ప్రాంతమైన బెజ్జంకి మండలంలో ఒకప్పుడు ప్రజలు తాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసి దాహార్తి తీర్చిన రోజులున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం మండలం చుట్టుపక్కల మిడ్ మానేర్, అన్నపూర్ణ, తోటపల్లి ఆన్ జలశయాలు నిర్మాణం పూర్తవ్వడంతో మెట్టప్రాంతమైన బెజ్జంకి మండలంలో జలకళ సంతరించుకుంది. సాగు, తాగు నీరు అందుబాటులోకి వచ్చాయి. మండల సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు కృషి చేస్తున్నారు.



అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ విజ్ఞప్తి మేరకు రూ.20 కోట్ల నిధులు మంజూరీ చేశారు.చల్మేడ ఫీడ్స్ సౌజన్యంతో ప్రభుత్వోన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి సహకారమందించారు.

అందరి భాగాస్వామ్యంతో సమగ్రాభివృద్ధి



రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తోటపల్లి గ్రామాభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిది. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సహకారంతో మంత్రి తన్నీరు హరీశ్ రావు గ్రామాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ నిధులతో పాటు స్వంత ఖర్చులతో అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు తమవంతుగా గ్రామా భివృద్ధికి శాయశక్తుల కృషి చేశారు. గ్రామాభివృద్ధికి తోడ్పాటునం దించిన ప్రముఖులు, సహకరించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు.

– బోయినిపల్లి నర్సింగరావు, సర్పంచ్ తోటపల్లి

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-నంగునూరు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాలమాకుల గ్రామంలో చోటు చేసుకుంది. రాజగోపాల్ పేట ఎస్సై ఎల్.రాజు గౌడ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన దండబోయిన బొందయ్య (62) మద్యం మత్తులో తన పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకుని మరణించాడు. బొందయ్య భార్య నరసవ్వ గత నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించింది. అప్పటి నుంచి బొందయ్య ఆల్కహాల్‌కు బానిస అయ్యాడు. మద్యం మత్తులో మంగళవారం సాయంత్రం పొలం వద్దకు వెళ్లి కానుగు చెట్టుకు ఉరివేసుకొని మరణించాడు. మృతుని కుమారుడు దండబోయిన నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

రేవంత్ వ్యాఖ్యలకు నిరసనగా రేపు చలో గాంధీ భవన్



నవ తెలంగాణ-సిద్దిపేట


రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రేపు చలో గాంధీ భవన్ ముట్టడి ఉంటుందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ తెలిపారు. ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో సిద్దిపేట జిల్లా అఖిల భారత యాదవ మహాసభ అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవ్ తో కలిసి ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా యాదవులు, కురుమలు పెద్ద ఎత్తున నిరసన తెలిపినా క్షమాపణ చెప్పడం లేదని అన్నారు. ఈ నెల 25న హైదరాబాదు ఇందిరాపార్కు దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా వందలాది దున్నపోతులతో, యాదవ యోధులతో ధర్నా నిర్వహించి అనంతరం గాంధీభవన్ ముట్టడికి తరలి వెళ్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిద్దిపేట పట్టణ అధ్యక్షులు పయ్యావుల ఎల్లం యాదవ్, సిద్దిపేట జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశం యాదవ్, కొండపాక మండల అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, సిద్దిపేట రూరల్ మండలం అధ్యక్షులు ఉడుత రవి యాదవ్, నంగునూరు మండల అధ్యక్షుడు వడితం కిరణ్ కుమార్ యాదవ్, చిన్నకోడూరు మండల అధ్యక్షులు కన్నెబోయిన రాజు యాదవ్, జిల్లా నాయకులు రాజబోయిన పరశు రాముల యాదవ్, కాటుక నరసింహులు యాదవ్, జిల్లా యువత నాయకులు సందబోయిన నాగరాజు యాదవ్, కిషన్ యాదవ్ పాల్గొన్నారు.

ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసి మర్కుక్ ఆటో యూనియన్ నాయకులు

నవతెలంగాణ-మర్కుక్ : ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్నను బుధవారం ములుగు మండలం వంటిమామిడిలో మర్కుక్ ఆటో యూనియన్ అధ్యక్షులు సుర్వీ బాలకృష్ణగౌడ్, ఉపాధ్యక్షులు భాస్కర్, వెంకటేష్, కోశాధికారి మహేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న మాట్లాడుతూ బీఆర్ఎస్ కేవీ కార్మిక సంఘం అధ్వర్యంలో కార్మికుల పక్షాన ముందున్నమన్నారు.ఆటో డ్రైవర్లు విధి నిర్వహణలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని ఆటో ఇన్సూరెన్స్ లు డ్రైవర్ల వ్యక్తిగత ఇన్సురెన్సులు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

నిరుపేదల పక్షాన ఎస్ఆర్ ఫౌండేషన్

ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్.



నవ తెలంగాణ-దౌల్తాబాద్

ఆపదలోఉన్న వారిని ఆదుకోవడంతోపాటు నిరు పేదల పక్షాన ఎస్ఆర్ ఫౌండేషన్ నిలబడి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తుందని ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం చెట్ల నర్సంపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బాలుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్సహాయస్థితిలో ఉండే నిరుపేద ప్రజలకు భరోసా కల్పించడానికి సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు. చెట్ల నర్సంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పసుల రేణుక-స్వామి దంపతులకు కూతురు మధుప్రియ, కుమారుడు వినయ్ ఇద్దరు పిల్లలు ఉన్నారు. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన వర్షం పడడంతో ఇంటి దగ్గర విద్యుత్ వైర్లు తెగిపడి బాలుడు విద్యుత్ షాక్ గురై మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. పిల్లలను పెంచి పెద్ద చేసి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులను పోషిస్తారని ఎన్నో కలలు కన్న తల్లిదండ్రుల ఆశలు నిరాశలై అర్ధాంతరంగా కుమారుడు మృతి చెందడం విషాదకరం. ఇలాంటి కడుపుకోత ఏ తల్లిదండ్రులకు రాకూడదని, తల్లిదండ్రుల రోదనలు అక్కడ ఉన్న వారందరికి కంటనీరు తెప్పిస్తున్నాయన్నారు. ఎస్ఆర్ ఫౌండేషన్ వారికి భరోసా కల్పించడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇంకా మానవతాహృదయులు ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కోశాధికారి మహమ్మద్ ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, గ్రామస్తులు వేమ శ్రీనివాస్, పసి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట

బొడ్రాయి ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్సీ, ఎఫ్డిసి చైర్మన్

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండలం సీఎం దత్తత గ్రామం నర్సన్న పేట గ్రామస్తుల జయ జయ ధ్వనాల మధ్య బుధవారం ఉదయం నాభిశిల బొడ్రాయి ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్చరణలతో జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం సర్పంచ్ మాధవి రాజిరెడ్డి ఉత్సవ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్. యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డిలు హాజరై నాభి శిల బొడ్రాయిని దర్శించుకోగా ఉత్సవ కమిటీ వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాల అభివృద్ధి మౌలిక వసతులతో పాటు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలవుతున్నాయన్నారు. ఎంపీటీసీ గోలి నరేందర్,వూడెం శ్రీనివాస్ రెడ్డి, కానుగంటి మహేందర్ రెడ్డి, కానుగంటి మాధవరెడ్డి ,కానుగంటి ఎల్లారెడ్డి ,బూకల పర్వతాలు ,కానుగంటి మహిపాల్ రెడ్డి, వూడెం జశ్వంత్ రెడ్డి ,వూడెం స్వామి రెడ్డి, శేకటి ఐలయ్య,నాభి శిలా పూజలో పాల్గొన్న 11 మంది జంటలు పసుపు వస్త్రాలు



ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటి సభ్యులు పరమేశ్వర్ రెడ్డి,వి. ప్రభాకర్ రెడ్డి,వి.రాంరెడ్డి, యం. తిరుపతి,వి. యాదవ రెడ్డి, భాస్కర్ యాదవ్,వై. వెంకటేష్ యాదవ్,యం. మధుసూదన్ రెడ్డి,కె.మహేందర్ రెడ్డి,కె.మహిపాల్ రెడ్డి,యం. మల్లారెడ్డి,జె. బాబు యాదవ్,బి.వెంకటేష్ యాదవ్,యన్. నర్సింలు యాదవ్ , యస్. ఐలయ్య యాదవ్,బి. శ్రీశైలం యాదవ్, యన్. బాలయ్య యాదవ్,ఆర్. వెంకటస్వామి గౌడ్,వై. కనకయ్య ముదిరాజ్,ఆర్. సత్యనాయణ ముదిరాజ్, బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నవ వధువులకు పుస్తె మట్టెలు పంపిణీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన మంగ విజయ్ మంగ సంతోష దంపతులుగత కొద్ది సంవత్సరాల కిందట మృతి చెందారు. తల్లి తండ్రి మృతితో ముగ్గురు ఆడపిల్లలు ఒక కుమారుడు నలుగురు చిన్నారులు అనాథలయ్యారు. బుధవారం పెద్ద కూతురు శిరీష వివాహం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ బీజేపీ శాఖ అధ్యక్షుడు దుర్గారెడ్డి



కార్యకర్తలు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లగా నిరుపేద వధువు వివాహానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వడ్ల చందు, మరికంటి భాస్కర్, దాసరి రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన నాగరాణి, హారికల వివాహానికి మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్ పుస్తె మట్టెలు



అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, స్వామి ,బాలకృష్ణ ,తదితరులున్నారు.

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన కర్రోళ్ల సత్తమ్మ నర్సింలు కూతురు నాగరాణి వివాహానికి బీఆర్ఎస్ బీసీ మర్కుక్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవ చేయడం సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశ్ ముదిరాజ్, చెక్కల నర్సింలు, శ్రీగిరిపల్లి మల్లయ్య, శ్రీగిరిపల్లి మల్లేశ్, కర్రోళ్ల రవి, ప్రశాంత్, రాజు, కిరణ్ తదితరులున్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

అతివేగంగా ఆజాగ్రత్తగా వచ్చిన ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు గ్రామంలో జరిగింది. సిద్దిపేట రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన చెన్నయి బాలమల్లు(51) తన సొంత పనిమీద ఇంటి పక్కన ఉండే చింతకింది లక్ష్మితో కలసి సిద్దిపేటకు వెళ్తుండగా, మార్గ మధ్యలో ఇర్కోడ్ గ్రామం వద్దకు రాగానే సిద్దిపేట నుండి దుబ్బాక కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వచ్చి బైకును ఢీకొట్టింది. దీంతో బైక్ నడుపుతున్న బాలమల్లు, లక్ష్మి లు కింద పడిపోగా, వారి తలలకు, కాళ్లు ,చేతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించి, సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం బాలమల్లును సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆజాగ్రత్తగా అతివేగంగా నడిపిన ఆర్టీసీ డ్రైవర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాలమల్లు బామ్మర్ది పరశురాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

మెరుగైన సమాజం కృషి చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-మిర్‌దొడ్డి : ప్రజల ఆరోగ్యంతో పాటు మెరుగైన సమాజ నిర్మాణం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని ఎంపీపీ సాయిలు అన్నారు. మిరుదొడ్డి మండలం ధర్మారం అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో స్థానిక పుష్ప భాగులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైద్యులు కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ సాయిలు ప్రారంభించారు. రాజేశ్వర్, ఎంపీడీవో రాజిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

అందుత్వ నిర్మూలనకే కంటి వెలుగు

నవతెలంగాణ-రాయపోల్ : రాష్ట్ర ప్రజలందరికీ దృష్టి లోపం ఉండకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని రాయపోల్ జెడ్పీటిసి లింగాయపల్లి యాదగిరి, ఏఎంసీ చైర్పర్సన్ ఇప్ప లక్ష్మి అన్నారు. బుధవారం రాయపోల్ మండలం చిన్న మాసాన్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ చూపి కంటి చూపు బాగుంటే ఏ పనైనా చేసుకోగలమని ప్రకృతిలో ఉన్న ప్రదేశాలను వీక్షించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మున్నయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న, గ్రామ సర్పంచ్ సొక్కం బుచ్చమ్మ, వార్డు సభ్యులు అడిగే స్వామి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలకు న్యాయం చేయని చైర్ పర్సన్

నవ తెలంగాణ - సిద్దిపేట : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మహిళల పట్ల అసభ్యకరమైన వ్యాఖ్యలు, దాడులు పెరిగిపోయాయని, మహిళ అయిఉండీ ఆర్పీలకు చైర్ పర్సన్ మంజుల న్యాయం చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్యకరమైన మాటలు మాట్లాడటం, కించపరిచేలా ఆర్పీలపై ఉద్యోగి సాయి కృష్ణ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. మహిళ చైర్ పర్సన్‌గా ఉన్న మంజుల ఆర్పీలకు న్యాయం చేయక పోవడం బాధాకరమన్నారు. యువజన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ , యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ బైరి సాయి, మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఫయాజ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రాకేష్, అనిల్, ప్రేమ్ పాల్గొన్నారు.

రోణి వచ్చే రైతు రుణ మాఫీ ఎక్కడ?

నవ తెలంగాణ -గజ్వేల్ : రోణి కార్తె వచ్చే రైతు రుణమాఫీ ఎక్కడ? సార్ అని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నిరుడు స్వామి ప్రశ్నించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ చేస్తానని పది సంవత్సరాలుగా రైతులను నమ్మించి మోసం చేస్తున్నారని ఆవేదన చెందారు. ప్రస్తుతం రోణి కార్తె వచ్చిందని రుణమాఫీ మాత్రం కాలేకపోయిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఇవ్వకుండా కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు అండగా ఉంటానని ఎరువులు ఇస్తానని చెప్పి రైతులను మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాన్నారు. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయని తెలంగాణ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

నవతెలంగాణ-చేర్యాల : వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు జి. సదానంద గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో బుధవారం కర్రోల్ల స్వర్ణ కుమార్ అధ్యక్షతన చేర్యాల జోన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సదానంద గౌడ్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్, ప్రధాన కార్యదర్శి మట్టపల్లి రంగారావు, దూలిమిట్ట అధ్యక్షులు జంగటి శ్రీనివాస్ ,జిల్లా అదనపు కార్యదర్శి ఉప్పల ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామానికి చెందిన గూల్ల సదయ్యకు చెందిన పశుగ్రాసం బుధవారం వ్యవసాయ బావి వద్ద ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైంది. పాడి పశువులు కోసం పెట్టుకున్న గడ్డి వాము దగ్ధం కావడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. రూ. 20 వేల విలువ గల పశుగ్రాసం దగ్ధమైనట్లు రైతు సదయ్య తెలిపారు.

బ్యాంకు మిత్రతో ఖాతాదారులకు సేవలు

నవతెలంగాణ సిద్దిపేటరూరల్

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు అనుసంధానంగా కొనసాగుతున్న బ్యాంకు మిత్రుల వద్ద ఖాతాదారులకు బహుళ సేవలు లభిస్తాయని ఏపీజీవీబీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఇన్చార్జి పవన్ కుమార్ సూచించారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలంలోని పుల్లూరు ఏపీజీవీబీ మేనేజర్ హైమావతి ఆధ్వర్యంలో స్థానిక బ్యాంకు మిత్ర వద్ద బ్యాంకు పాసుబుక్ ప్రింట్ విధానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ రవికుమార్ ఫీల్డ్ ఆఫీసర్ జీవన్ రెడ్డి ఐరిక్స్ సంస్థ రీజినల్ ఇన్చార్జి రవీందర్ బ్యాంక్ రీజనల్ అధికారి శంకర్ ఆరోగ్య మిత్ర పద్మ ప్రతినిధులు చంద్రం తదితరులు పాల్గొన్నారు.